ఆయుర్వేద యింజక్షన్లు
అఖిల భారత ఆయుర్వేదిక్ కాంగ్రెసువారిచే బంగారు పతకము లివ్వబడినవి.
వివరములకు వ్రాసి తెలిసికొనండి.
అపోలో ఫార్మస్యూటికల్ వర్క్స్, లిమిటెడ్.,
ప్రకాశనగరం, బరోడా.

ఆంధ్రపత్రిక

3/7/97

జావాలో పోటీ ప్రభుత్వము

8-వ పేజీ

The Andhra Patrika, Madras. } Regd. No. M. 1118 Vol. 35 No. 171 WEDNESDAY 22ND SEPTEMBER 1948 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

హైదరాబాదులో శాంతిభద్రతలను స్థాపించుటే ప్రథమ కర్తవ్యము

సర్దార్ పటేల్ ప్రకటన

భవిష్యత్తు ప్రజాభీష్టానుసారమే నిర్ణయింపబడును

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20: "సంస్థానములో శాంతిభద్రతలను పునరుద్ధరించుటే తమ ప్రథమ కర్తవ్యమని భారత ప్రభుత్వము భావించుచున్నది. వాటిదృష్ట్యా రక్షణదృష్ట్యా అవసరమైనమార్పులనే పరిపాలనా విధానమునందు చేయవలసియున్నది," అని హైదరాబాదు ఎడ భారతప్రభుత్వము ఏవైఖరిని అవలంబించవలసినది తెలుపుచూ అనేకులు తనకు వ్రాసిన దానిని పురస్కరించుకొని సర్దార్ పటేల్ ప్రకటించెను.

సాధారణ పరిస్థితులు ఏర్పడగనే "హైదరాబాదు భవిష్యత్తు ప్రజాభీష్టానుసారమే నిర్ణయింపబడగలదని మీకు స్పష్టముగా నొక్కి చెప్పుచున్నాను" అని ఆయన తెలియజేసెను

పటేలు ప్రకటన

భారత ప్రభుత్వం హైద్రాబాదు సమస్యయెడ ఇకమీద ఏ వైఖరిని అవలంబించవలెనో, సంస్థాన పరిపాలనలో ఏ విధమైన విప్లవాత్మకమైన పరిణామములను ప్రవేశపెట్టవలెనో, సూచించుచూ దేశము నాలుగుమూలలనుండి మిత్రులూ హితైషులూ నాకు సందేశములపై సందేశములను పంపుచున్నారు. శాంతిభద్రతలను పునరుద్ధరించుటయే సంస్థానములో తాను చేయవలసిన తక్షణ కర్తవ్యమని భారత ప్రభుత్వం పరిగణించుచున్నారని నేను స్పష్టపరచగోరుచున్నాను.

సంస్థాన పరిపాలనలో ఇప్పుడు కేవలమూ శాంతిభద్రతల రక్షణదృష్ట్యా అవసరమైనంతవరకే, మార్పులను ప్రవేశపెట్టడమైనది. హైద్రాబాదుసంస్థానమునొక్క పునర్నిర్మాణము పునరుద్ధరణ మవసరమే చేయవలసిన ప్రధాన కార్యములలో ఒకటి అయి వున్నది; కాని సంస్థానములో ప్రశాంత పరిస్థితులు ఏర్పడి, ప్రజలూ ప్రజాసేవకులూ తమ దృష్టిని నిర్మాణాత్మకమైన కార్యకలాపములమీదికి మరల్చగలంగనంతవరకూ, యీ అసలు పనిని ఎత్తుకొనుటకు వీలుండదు. ప్రస్తుత సంక్షుభిత పరిస్థితులు కుదుటబడుటకు శాంత వ్యవధి అవసరము. ఈ పరిణామకాలములోమమ్ము ప్రజలుఓర్మి గొని సైరించగలరని ఆశించుచున్నాము. హైద్రాబాదుయొక్క భవిష్యత్తు ప్రజాభీష్టానుసారముగానే నిర్ణయింపబడగలదని నేను మీకు స్పష్టముగా నొక్కి చెప్పగలను. ప్రస్తుతమునకు ఈ మాటలతోనే ప్రజలు సంతృప్తి చెందవలసియున్నది.

భారతసేనలకు హైదరాబాదు ముస్లిమ్‌పౌరుల్ల అహ్వానము

కొచ్చిన్‌లో క్రొత్త మంత్రి వర్గం

ప్రజామండలి నాయకుని అంగీకారం

ఎన్నికలమ్, సెప్టెంబరు 20 కొచ్చిన్‌లో జరిగిన ఎన్నికలఫలితంగా కొచ్చిన్ ప్రజామండలి పార్టీ అధిక్యం బుజువైనమీదట, పార్టీ నాయకుడైన ఇక్కండ వారియర్‌ను క్రొత్తమంత్రివర్గ మేర్పరుపవలసినదిగా నేటి సాయంత్రము మహారాజా ఆహ్వానించెను. ఆ ఆహ్వానమును వారియర్ అంగీకరించారు. నేటినుండి ప్రధాని పదవిని స్వీకరించెను. తన సహమంత్రుల పేర్లు రెండురోజులలో తెలియపరచెదనని అతడు మహారాజాకు తెలియజేసెను.

ఇదివరకటి ప్రధాని టి కె నాయర్, తదితర మంత్రులు రాజీనామాలను మహారాజా అంగీకరించినట్లు కొచ్చిన్ అసాధారణ గెజెట్ నేడు ప్రకటనచేసెను.

నూతన శాసనసభకు సంపూర్ణాధికారములు

కొచ్చిన్, సెప్టెంబరు 21: నూతనముగా ఎన్నుకొనబడిన కొచ్చిన్ శాసనసభకు సంపూర్ణమగు రాజ్యాంగ రచనాధికారములు నొసంగు ప్రాక్లేమేషను కొచ్చిన్ మహారాజాగారు గానించియున్నారు.

మహారాజా యాజమాన్యమున కొచ్చిన్‌లో సంపూర్ణ బాధ్యతాయుత ప్రభుత్వము నేర్పరుచు రాజ్యాంగ విధానమును శాసనసభవారు రచింపవలెనని ప్రోక్లేమేషను కోరుచున్నది. మహారాజాగారి దివాణం దేవాలయములు, హిందూ మత సంస్థలకు సంబంధించిన వ్యవహారములు రాజ్యాంగ నిర్మాణము నుండి మినహాయింపబడును.

హైదరాబాదులో భారత కరెన్సీపై నిషేధం తొలగుట

నైజాము ఏజంటు జనరల్పుకు తాఖీదు

సికిందరాబాద్, సెప్టెంబరు 21: భారతదేశపు కరెన్సీమీద నైజాంప్రభుత్వం లోగడ విధించిన అన్ని నిషేధములు తాత్కాలిక సైనికప్రభుత్వం ఎత్తివేసినది. నైజాంప్రభుత్వ ప్రింటింగ్ వ్యాపారములన్నీ ఆపివేయబడినవని ఢిల్లీ, కరాచీ, లండన్ మొదలగు అన్నితావులా నైజాం ప్రతినిధులుగా పనిచేయుచున్న వారందరూ ఢిల్లీలోని ఏజంటు జనరల్ బ్రేడ్ కమిషనర్లతో సహవారి కార్యక్రమములన్నీ వెంటనే ఆపుచేయవలసినదిగా కాపించబడిరి.

భారతప్రభుత్వోద్యోగులు ఖాళీ దాకీ ప్రధాన్ కనీసం రెండు నెలలైనా హైదరాబాదులో ఉండవలసివచ్చునని అనుకుంటున్నారు.

రజాకర్లను అడ్డి నైజాము రక్షించుటకు భారతసేనలు వెళ్లినవి

పాశ్చాత్య రాజ్యప్రతినిధుల విమర్శలకు రామస్వామి మొదలియారు సమాధానము

పారిస్, సెప్టెంబరు 20: "రజాకార్లనుండి నైజామును రక్షించుటకే భారతసేనలు హైదరాబాదుకు వెళ్లినవి. సంస్థాన ప్రదేశములు వైపసముచేసికొనుటకు వెళ్లిన సేనలు కావు. ఆర్జెంటైనా ప్రతినిధి అలా వర్ణించెను. కాని వాస్తవమునకు పోలీసుచర్యతీసికొనుటకే వెళ్లినవి." అని ఐక్యరాజ్యసమితికి భారతప్రతినిధి సర్ రామస్వామిమొదలియారుగారు రాయిటర్ విలేఖరికి తెలిపిరి.

పాశ్చాత్య రాజ్యములు భారత-హైదరాబాదు తగాదాను విపరీతంగా అపార్థము చేసికొనిరని, భద్రతా మండలిలో ఆర్జెంటైనా ప్రతినిధి తెలిపిన అభిప్రాయములు "సబబు సందర్భము లేక యున్నవి"ని, భారత దేశము వాటిని గమనించదని ఆశించుచున్నట్లు రామస్వామి మొదలియారు చెప్పిరి. భారతదేశము తన ప్రభుత్వమునుస్థాపించలేదు. భవిష్యత్ ప్రభుత్వ నిర్ణయము హైదరాబాద్ ప్రజలకే వదలివేయబడినది. తిరుగుబాటులతో, ప్రభుత్వములను మార్చే ఆర్జెంటీనా వారు సైనిక చర్యలను సరించి మాట్లాడవచ్చును. అశాంతియున్నచోట శాంతిని స్థాపించుటకు వెళ్లుటతప్ప వేరువిధంగా హైదరాబాదు సమస్యను మేము పరిగణించము. అబిసీనియాకు వెళ్లిన ఇటలీ సేనలతో హైదరాబాదుకు వెళ్లిన భారత సేనలను పోల్చుట హాస్యాస్పదము. దొడ్డిదోవన సమితిలో ప్రవేశించి భారతదేశము సమితికి నూతనంగా వచ్చినదని ఆర్జెంటైనా ప్రతినిధి అనుట విచిత్రము. వారు అల్పసంఖ్యాకుల ప్రవక్తను తెచ్చిరి. నూతన భారత రాజ్యాంగములో అల్పసంఖ్యాకులకు తగిన రక్షణ లివ్వబడినవి. వాటికే హైదరాబాదులోకూడ అమలుజరుపుట యగును. ఆర్జెంటైనా ప్రతినిధికి హైదరాబాద్ భారతదేశమునకుగల సంబంధములు తెలియవు. ఆ సంస్థానములో నూటికి 89 మంది హిందువులని ఆయనకు తెలియదు. అంతేకాక, అక్కడి ముస్లిములుకూడ అనేకమంది, ఎట్టి శిక్షణలేని రజాకర్ల చేతిలో సంస్థానముండిపోయున్నదన్న భావముతో ఏకీభవించుచున్నారు. కాబట్టి ముస్లిములు హిందువులు అన్న మాటలేనేలేదు. హైదరాబాద్ భారతక్షేమములు పెనవేసికొనియున్నవి. అందువల్ల సంఘర్షణ విరుద్ధ భావములు అను వాటికి ఎప్పుడు ఆస్కారముండదు. శాంతి అభివృద్ధి అను నూతన కక్షము హైదరాబాదులో ప్రారంభముకానున్నది. హైదరాబాద్ ప్రజలు తమ భవిష్యత్ నిర్ణయమును చేసికొనవలెనను ప్రతిపాదనను, భద్రతామండలి యెడ మా గౌరవమును చూపుటకే ఆ సంస్థకు మా అంతిమ మేము సమర్పించితిమి. మా ఈ వైఖరిని అమెరికా, కనడాలు హర్షించినవి. ఆసియాలోని అనేక ప్రజాస్వామ్యములు రక్షించుటకారకే భద్రతామండలిలోని అశాశ్వత స్థానములను ప్రాదేశికముగా సమానముగ పంచవలెనని భారతదేశము సూచించినది. అది సిద్ధించిన, సైన్యావలె ఆసియాలోని యితర పెద్దదేశములుకూడ పాల్గొనుటకు అవకాశముండును.

పాకిస్థాన్ సరిహద్దు కొండ ప్రాంతాలకు ప్రత్యేకాధికారి

కరాచీ, సెప్టెంబరు 19. డా॥ ఖాన్ సాహెబ్ అధికార కాలంలో, పండిట్ నెహ్రూ గత సంవత్సరం సరిహద్దు రాష్ట్రి కొండ ప్రాంతములను దర్శించినప్పుడు కొండజాతుల వారిచే వ్యతిరేక ప్రదర్శనలు చేయించి బర్రరఖ్ చేయుటకు నవాబ్ మహబూబ్ అలీఖాన్‌ను పాకిస్థాన్ ప్రభుత్వం కొండజాతుల ప్రాంతాలపై ప్రత్యేక అధికారిగా నియమించినది.

ఇతడు పెషావర్‌లో తన కార్యాలయము నేర్పరచు కొనును.

ఆహార పదార్థములకు తిరిగి రేషను

వ్యవసాయ దారులకు ఎక్కువధరలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20: రేషనింగు పద్ధతి రద్దుచేయుటకు పూర్వమున్నట్లుగానే తిరిగిఆహార ధాన్యములకు, రేషను ఏర్పరుచుటకు రాష్ట్రప్రధానులతోను, ఆహార మంత్రులతోను జరిపిన చర్చల ఫలితంగ నిర్ణయమునకు వచ్చినట్లు తెలియుచున్నది. అత్యధికంగా ఆహారధాన్యమును సేకరించుటకుగాను, వ్యవసాయ దారులకు ధాన్యంధరను ఎక్కువగా ముట్టచెప్పుటకు భారతప్రభుత్వము నిర్ణయించవచ్చును.

వ్యవసాయ దారులకు ఎక్కువ ధర ముట్ట చెప్ప దలచినందువల్ల వినియోగ దారులు ఇవ్వవలసిన కొనుగోలు ధరనుకూడా కొంత వరకు ఎక్కువ చేయుట జరుగవచ్చును.

విదేశమునుండి రాష్ట్ర ప్రభుత్వములు దిగుమతి చేసికొనిన ఆహార ధాన్యములకు అదనముగా చెల్లించవలసిన ధరలో 75%లు. కేంద్ర ప్రభుత్వమే భరించగలదు.

జిల్లా బోర్డులు ఏర్పడవు

ప్రభుత్వ నిర్ణయం

మదరాసు, సెప్టెంబరు 21: మదరాసు ప్రభుత్వం వారు జిల్లా బోర్డుల సవరణ చట్టమును, (యిప్పుడు అభిప్రాయార్థం ప్రకటించివది) వదలి కొనుటకు నిశ్చయించిరని తెలియుచున్నది. అనగా, కామనసభ్యులతోను తదితరభాషా సేమను సభ్యులతో క్రొత్తజిల్లాబోర్డులను స్థాపించ దలచి ఒక చట్టం చేసిరి. కాని క్రొత్తగ నియోజక వర్గము లేర్పడి, ఎన్నిక బోర్డులు స్థాపించుటకు వీలయే వరకు యిప్పుడున్న స్పెషలాధికారులతోనే నిర్వహించుటకు యిప్పుడు నిశ్చయించిరి.

జమీందారీ బిల్లు అమలు జరుగుట అవశ్యమగును

మద్రాసు, సెప్టెం 21. ఢిల్లీలో ప్రధానమంత్రుల సభయందు, జమీందారీ బిల్లు మధ్యనిషేధం అమలు జరుపుట, ఆహార దాన్యముల కంట్రోలు మున్నగునవి చర్చింపబడినవని, ప్రధాన మంత్రి ఓ. పె. రామస్వామిరెడ్డిగారు నేడు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుచు తెలిపిరి.

కేంద్ర ప్రభుత్వంవారు ప్రస్తుతం రాష్ట్రాలకు ఏవిధమైన సహాయంచేసే స్థితిలో లేరు గనుక, జమీందారీ రద్దు చట్టము నిలిపియుంచాలని సూచించిరి. కాని యిది వరకే మద్రాసు ప్రధాని అన్ని రాష్ట్రాలలో ఒకే మాదిరి చట్టము ఉండాలి కనుక, యీవిషయం రాష్ట్రాల పరిధిలోనిదని సూచించినపుడు ప్రధానుల సభలో అంగీకరించి, కాంగ్రెస్ వర్కింగుకమిటీవారు, యింతోలాను నిర్ణయించి ఏరాష్ట్రి మిచ్చుకచ్చినట్లు ఆ రాష్ట్రం శాసనాలు చేసుకోవచ్చని చెప్పినదనియు, ఆప్రకారం చట్టంచేసి అనేక వివాదాలు సంఘర్షణలు దాటి, యిప్పుడు పూర్తికానున్న సమయాన నిలిపేయనువడం భావ్యంకాదనియు, మద్రాసు ప్రధాని తెలిపినట్లు తెలియుచున్నది. కనుక చట్టం శాసనసభలలో అంగీకరించబడినాక అమలుజరుగుట అవశ్యంకావచ్చు కాని, చట్టం నిలిచిపోదని రూఢిగ చెప్పవచ్చు జమీందారులకు నష్టపరిహారం యిచ్చుటకు యితరరాష్ట్రాలలోవలె కందులకొలదికొట్లు యివ్వనక్కరలేదనియు, 21 కోట్లలో పుస్తకాదాయం కష్టం కాదనియు, అందుచే చట్టం నిలుపవలసరంలేదనియు, మద్రాసు ప్రధాని తెలిపియుండెను

మధ్యనిషేధంమిగతా జిల్లాలలోగూడ అక్టోబరు 1 నుండి అమలుజరుగుటకు ఆక్షేపణ యుండదు.

త్వరలో సంస్థానకాంగ్రెస్ కార్యాచరణసంఘ సమావేశం

విజయవాడనుండి హైదరాబాద్ చేరిన మనసేనలకు దారిపొడవునా ప్రజల జేజేలు

('ఆంధ్రపత్రిక' ప్రత్యేక ప్రతినిధి)

సికిందరాబాద్, సెప్టెంబరు 20 నిజాం సంస్థానంలో శాంతిభద్రతలను పునస్థాపన చేయుటకు విజయవాడనుండి బయలుదేరిన భారతసేనలు నిన్న సాయంత్రము ఇచ్చటికి చేరినవి. ఈ సేనల పురోభాగమందు భారత టాంకులదళము బాగులుదీరి నడచినది. దారిపొడవునా గ్రామస్థులు మనసేనలకు అత్యుత్సాహముతో స్వాగత అభివందనములు చేసిరి, మనసేనలు హైదరాబాదు పొలిమేరలు చేరుసరికి పరిసరగ్రామముల ప్రజలు సైనిక వాహనములను ఆపి సైనికులకు మిఠాయిలు పంచిపెట్టిరి. అనేకమంది ముస్లిములుకూడ 'జైహింద్' నినాదములు చేయుచు, సైనికులకు చేతులు మోడ్చి నమస్కారములు చేయుచుండుట కానవచ్చెను.

హైదరాబాద్ నగరమునకు ఇరవై 30 మైళ్ల దూరమున, నగరరక్షణకు రస్తాపై ప్రతిబంధకములు ఏర్పాటుచేసిరి రస్తాపైన మందుగనులు ప్రేలిన గుర్తులుకూడ కనిపించినవి. అకస్మిక కరణాగతి, పోరాట విరమణ నిజాం సైనికులను రజాకార్లను అయోమయ స్థితిలో పడవేసెను. వారు తమ ఆయుధములను నగర పొలిమేరలలో పారవేసి పారిపోయిరి.

కమ్యూనిస్టుల దోపిడి

వల్లకొండజిల్లాలోని కమ్యూనిస్టులు, ముఖ్యంగా నూర్యాపేట ప్రాంతములో ప్రభుత్వ కచేరీలను, కమ్యూనిస్టు వ్యతిరేకుల ఇండ్లను దోపిడిచేసిరి. సకారకల్లు, వరకతపల్లి గ్రామములలోని ప్రభుత్వ కచేరీలన్నిటినీ దోచుకొనిరి తలుపులు, కిటికీలుకూడ పెల్లగించి యెత్తుకొని పోయిరి. నూర్యాపేటనుండి హైద్రాబాద్ వెళ్ళే

(4-వ పేజీ చూడుడు)

ఐక్యరాజ్యసమితి సాయుధసేనలను ఉపయోగించవచ్చునా?

పారిస్ సమావేశములో చర్చ జరుగవచ్చు

పారిస్, సెప్టెంబరు 20. ఐక్యరాజ్యసమితి కొన్ని ప్రత్యేక సందర్భములలో అంతర్జాతీయ సాయుధ సేనలను ఉపయోగించవచ్చునా, లేదా, అనే ప్రశ్న లేవటి పారిస్ ఐక్యరాజ్య సమావేశంలో చర్చింపబడగలదు.

ఈ ప్రశ్నను ఐక్యరాజ్య కార్యదర్శి ట్రిగ్వీలీ తనకుగల ప్రత్యేకాధికారములతో ఎజెండాలో చేర్చెను.

పాలస్తీనా సమస్యనుగూడ ట్రిగ్వీలీ ఎజెండాలో చేర్చెను.

బెర్లిన్ సమస్యను ఐక్యరాజ్యసమితికి ప్రతిపాదిస్తారా?

పారిస్, సెప్టెంబరు 19: ఐక్యరాజ్య సమితి సమావేశం వ్యవహార ముఖ్యాంశ, బెర్లిన్ ప్రతిష్టంభనా పరిష్కారసమస్యయే చాలా ప్రధానంగా కన్పట్టుటచే, బ్రిటిష్, అమెరికన్ ఫ్రెంచి విదేశాంగ మంత్రులు నేడు ఫ్రెంచి విదేశాంగ కార్యాలయంలో సమావేశమై బెర్లిన్ సమస్య భావార్థపరములను చర్చించిరి. ఏడు వారములుగా మాస్కోలో సోవియట్ అధికారులతో సాగించిన సంప్రదింపులు ఫలోన్ముఖం కాకపోవుటచే, అక్కడి మిత్రమండలి దూతలుగూడా పారిస్‌కు మరలి వచ్చుచున్నారు.

అమెరికన్ విదేశాంగ మంత్రి జార్జి మార్షల్, బ్రిటిష్ విదేశాంగమంత్రి బెవిన్, ఫ్రెంచి విదేశాంగమంత్రి రాబర్టు షూమువ్వురూ, బెర్లిన్ సమస్యను కూలంకషముగా చర్చించెదరని, బెర్లిన్‌లోని అమెరికన్ మిలిటరీగవర్నర్ లూసియస్ క్లే ఆయన రాజకీయ సలహాదారుడు రాబర్టు మర్ఫీ యీ చర్చలలో పాల్గొనుటకే పారిస్‌కు బయలుదేరి వెళ్ళిరని తెలియుచున్నది.

బెర్లిన్ ప్రతిష్టంభన విషయమై సోవియట్ అధికారులతో యింకమీదట చర్చించి ప్రయోజనమేమీలేదని, బెర్లిన్ సమస్యను తక్షణం ఐక్యరాజ్యసమితికి ప్రతిపాదించవలెనని, యీవారం, పాశ్చాత్య మిత్రమండలి విదేశాంగమంత్రులు నిర్ణయించుట జరుగవచ్చునని, లండన్‌లో అభిజ్ఞులు అభిప్రాయపడుచున్నట్లు, రాయిటర్ రాజకీయ విలేఖరి వ్రాయుచున్నాడు.

అయితే, యిటువంటి నిర్ణయమేదైనా జరుగబోయేముందు, బ్రిటిషు అమెరికా ఫ్రెంచి విదేశాంగమంత్రులు, బెర్లిన్‌లోని మిత్రమండలిమిలిటరీగవర్నర్లు, లండన్‌లోని బెర్లిన్‌లో స్థాయీసంఘం, క్రెమ్లిన్ సంప్రదింపులు నడిపిన పశ్చిమరాజ్యముల దూతలు, బెర్లిన్ సమస్యను కూలంకషముగా చర్చించెదరు.

బ్రిటిషు అమెరికన్ ఫ్రెంచి విదేశాంగ మంత్రులు యీరోజు ఫ్రెంచి విదేశాంగ కార్యాలయములో ఒక గంటసేపు బెర్లిన్ సమస్యపై జరిపిన చర్చ విరామ లేమీ తెలియరాలేదు. బెవిన్, జార్జి మార్షల్ ఉభయులూశాలనీ ఫ్రెంచివిదేశాంగకార్యాలయమునకు వెళ్లిరి. మార్షల్ తోపాటు, ఫ్రాన్సులో అమెరికన్ రాయబారి జెఫెర్సన్ కాఫెరీ, బ్రిటన్‌లో అమెరికన్ రాయబారి లూయీ డ్జన్, విదేశాంగకార్యదర్శి రామ్సిన్ స్యరహారోర నిపుణుడు చార్లెస్ బోహ్లెన్ మున్నగువారలుగూడా వెళ్ళిరి.

కాశ్మీరుకమీషను కొత్తఆదేశములతో ఆరువారములలో తిరిగిరావచ్చును

శ్రీనగర్, సెప్టెంబర్ 20 ఐక్యరాజ్య సమితిచే నియమింపబడిన కాశ్మీర్ కమీషనుసభ్యులు ఈ ఉదయం 9 గంటల వరకూ ఒక దీర్ఘ సమావేశము జరిపిరి కమీషనువారి యుద్ధ విరామ సూచనయందలి అంతర్భాగములన్నిటిని విపులీకరించవలెనన్న పాకిస్థాన్ ప్రభుత్వమువారి కోరికకు సమాధానముగా సాధ్యమైనంతవరకు తయారుచేసిరి. ఈ సమాధానము పాకిస్థాన్ ప్రభుత్వమునకు వెంటనే పంపెదరు

కాశ్మీర్ వ్యవహారములపై ఒకతాత్కాలిక వివరణమును భద్రతాసంఘమునకు సమర్పించుటకుగాను ఈ కమీషన్‌వారు ఢిల్లీ మీదుగా జెనీవాకు బయలుదేరుదురు.

కాందరు సభ్యులు ఈ తదినమే వెళ్లిపోయిరి. మిగతావారు రేపు బయలుదేరుదురు. కాశ్మీర్ కమీషన్ సుమారు ఆరువారములకు భద్రతాసంఘమునుండి నూతన ఆదేశములను సేకరించి భారతదేశమునకు తిరిగివచ్చెదరని తెలియుచున్నది.

బార్లీ క్రీమ్

బ్రిటానియా బిస్కెట్

లారెన్స్ అండ్ టూబ్రో లిమిటెడ్ వారు

సరుకు లోనుండి అమ్మచూపేవి (ముందుగా జరుగు విక్రయానికి లోబడి)

గార్డెనర్ డెన్వర్ ఎయిర్ కంప్రెసర్లు - 'కాటర్ పిల్లర్' డీసెల్ ఇంజిన్ మరియు ఇతర శక్తి కలుగజేయునది 100 పౌండ్ల ప్రెషరుతో నిముషమ్ము ఒకటికి 395 ఘన అడుగుల రాశిగల గాలిని విడుదల చేసేవి-రెండు అంతరముగా నీటితో చల్లగ చేయబడినవి. మోపు కొని పోవుటకు వీలైనవి

గార్డెనర్ డెన్వర్ హారిజాంటల్ స్టేషనరీ కంప్రెసర్లు - ఎలెక్ట్రిక్ మోటార్లుగాని డీసెల్ ఇంజిన్లుగాని కలిగి పెంపార్జనంగా ఉండేవి.

గార్డెనర్ డెన్వర్ న్యూమాటిక్ పనిముట్లు - అన్ని రకములవి

'కాటర్ పిల్లర్' డీసెల్ మెరైన్ ఇంజిన్లు - 136 హార్స్ పవర్, 115 హార్స్ పవర్ మరియు 39 హార్స్ పవర్ కలవి

జాన్ డీరి చక్రంమాదిరి అగ్రికల్చరల్ ట్రాక్టర్లు, పనిముట్లు

బోల్టెరప్ ఎలెక్ట్రిక్ వెల్డులు

హార్డీలైన్ స్ప్రేయింగ్ పరికరాలు

ఈ పనితనములోనే జయమున్నది

పోస్టుఆఫీసు బాక్సు 295 మదరాసు | పోస్టుఆఫీసు బాక్సు 278 బొంబాయి

ఒరిజినల్ వసంతా డైమండ్సు

క్రొత్త దరలజాబితా.

కారటుకు వైశ	100 పాళ్ళకు వైశ	సుపర్ క్వాలిటీ	మొదటి క్వాలిటీ	వి. వి. డి. క్వాలిటీ
పైభాగ	2½ కోళ్ళు 100	రు 60 0 0	రు 55 0 0	రు 50 0 0
..	3—4 ..	.. 55 0 0	.. 45 0 0	.. 40 0 0
..	5—6 ..	.. 50 0 0	. 40 0 0	.. 35 0 0
..	7—8 .	45 0 0	35 0 0	. 30 0 0
..	9—10 ..	.. 40 0 0	30 0 0	. 25 0 0
..	11-20	35 0 0	25 0 0	.. 20 0 0
..	21 to ఫౌర్ .	30 0 0	.. 20 0 0	. 17 0 0
పెద్దవైశ	½ to 2 ct ct. 1	.. 2 0 0	.. 1 12 0	.. 1 6 0

వి. వి డి ఆర్డర్లు వెంటనే గమనించబడును ప్రతి 100 కోళ్ళకు రు 2/-ల కమీషన్ ఇవ్వబడును

కనిపెట్టినవారు - టి ఎస్. చిన్నయ్యపిళ్ళ & కో., బిగ్ బజార్ వీధి, చిరుచువాపల్లి

రొమ్ము పడిశపు జబ్బులు ఎడతెగని దగ్గు, శ్వాసాసయన బాధలకు మీకు పెప్సు కావాలి

పెప్సు ఉదారమైన బిళ్లలు. రొమ్ము పడిశము, చారిత్రత్రం వ్యాధుల విషాదించు టలో ప్రత్యేకముగ మంచివి. ఒక పెప్సు మీరు నోటిలో వేసుకొన్నంతనే దాని ఓషధీ సారములు మీ విశ్వాసలో గూడి బాధ కలిగిన స్థానములకు గొంతులోపలకు పెప్సు దగ్గులనాశి, శ్రమనివారి, గొంతును కాపాడును శ్లేష్మమును పలుచబరచును మంటను తగ్గించును క్రిములను నాశముచేయును

పెప్సు సారం శ్వాసకోశం చేతువిధం పిరూపించే చిత్రం

PEPS

పెప్సు విషనివారణకు గొంతు, బ్రాంకైటిస్, గొంతు, రొమ్ము, శ్వాసకోశవ్యాధులకు అమోఘ చికిత్స

ఏజంట్లు వెర్సు దాదా అండ్ కో., పి టి మద్రాసు.

జమీందారీ రద్దుబిల్లు

ఇనాముల రకం నిర్ణయించు క్లాజు సవరణకు ఆమోదం

చెన్నపట్నం, సెప్టెంబరు 20.

శ్రీ కళా వెంకటరావు జమీందారీ బిల్లులోని క్రొత్త క్లాజు 8 (ఎ) పై తిరిగి నేడు ప్రశ్నా కాలావంతరము మార్గాడుచూ, అందులోని 7 వ సబ్ క్లాజులో పెటిల్మెంట్ ఆఫీసర్ గాని విచారణ సంఘముగాని భావించును అనుటకు బదులు భావింపవచ్చును అని చేర్చుటకు తన కభ్యంతరము లేదనిరి

కాని 7 వ సబ్ క్లాజు ఉండవలెనా లేదా అని ఓటుకు పెట్టవలెనని కాశీశ్వరరావుగారు కోరిరి. సబ్ క్లాజు ఉండవలెననియే అధిక సంఖ్యాకులు నిర్ణయించిరి.

తిరిగి వెంకట్రావుగారే, భావించును అనుటకు బదులు భావింపవచ్చును అని చేర్చవలెనని ప్రతిపాదించిరి

శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రతిపాదనను వ్యతిరేకించుచూ, పెటిల్మెంట్ ఆఫీసరు యొక్క నిర్ణయమును సంబంధపరిస్థితులలో పెట్టుట సక్రమము కాదనిరి.

శ్రీ వెంకటరావు సమాధానమిచ్చుచూ, భావింపవచ్చును అనుటలో ఆఫీసర్ ఖచ్చితంగా అధికారము లభించినట్లుండగ, కోర్టు లుకూడా శోక్యములుచ్చుటకు వీలులో నుండుటకై ఇట్లు క్రొత్తమాటను చేర్చవలసివచ్చినదనిరి.

ప్రతిపాదన ఆమోదింపబడెను.

శ్రీ విశ్వనాథం అసలు 8 (ఎ) క్లాజునే అంగీకరింపరాదని ప్రతిపాదించుచూ రెవిన్యూమంత్రిగారు కాంగ్రెసు హైకమాండ్ యొక్క నిర్ణయముల కనుగుణముగా ప్రవర్తించుటలేదనిరి. అసలు 1936 ఇనాములని, 1936 ఇనాములనీ తేడా 1936 ఇనాములను ఖిడతీయవలెనట ప్రవచనపు వ్యాఖ్యానకముగా నున్నది. దానికితోడు ఈ క్రొత్త క్లాజు ద్వారా ఇనాములేవో నిర్ణయించవలెనని చెప్పుచున్నారు ఇనాములను రద్దుచేయు దల్చిన వారు, ఇట్టి చిక్కుపనులను చేయరాదనిరి. కె. భావ్యంగారి క్లాజు లోపభూయిష్టముగా నున్నదనిరి దిరుమల్తి రామస్వామి, ఆర్ పుబ్బయ్యశెట్టిగారలు మంత్రిగారు మధ్యలో ఇటువంటి క్లాజును తెచ్చి ఇరికించుట అక్రమమనిరి. కె. వరదాచారిగారు ప్రభుత్వ సవరణను ప్రతిఘటించిరి. వరదాచారిగారు పెటిల్మెంట్ ఆఫీసరు ట్రిబ్యునల్స్ ద్వారా ఈనాముల విచారణను రెవిన్యూ మంత్రిగారు ముగించి వేయదలచినట్లున్నదనిరి

శ్రీ కాశీశ్వరరావుగారు చిన్న తరగతులవారికిని అధ్యాయం కలిగించవలసి చెప్పి ఎదిరించిరి

రెవిన్యూ మంత్రిగారు బదులు చెపుతు 1936 ఇనాములను చేర్చినపుడు కష్టన్నవారెయిప్పుడు తీసివేస్తే కష్టపడుతున్నారు 1908 ఇనాము, లేక 1913 ఇనాము అన్నవిషయం నిర్ణయించుటకోర్టులకు పోవనవసరంలేకుండా ప్రత్యేకోద్యోగి నిర్ణయించుటకు అక్షేపించుట సబబుకాదని సవరణను అందరు అంగీకరింప కోరిరి సవరణ అంగీకరించబడెను.

సవరణలు అనేకములున్నందువలన క్లాజును ప్రతిపాదించకుండా స్పీకర్‌కు నివారించుటకు హక్కు (క్లోజ్ అధికారం) ఉన్నదని తెలిపిరి. కాని అనేక సవరణలు తామే ఉపసంహరించుకొన్నందున ఈ హక్కులను వినియోగించుకొనరాదని భావ్యంగారు విశ్వనాథంగారు చెప్పిరి బిల్లును శాసనసభలో తెచ్చుటకే ప్రభుత్వం సంవత్సర వ్యవధి తీసుకొన్నదనీ, శాసనసభలో చర్చ పూర్తిగా జరుపుట న్యాయమనీ విశ్వనాథంగారు చెప్పిరి

తరువాత మొఖాసాలకు సంబంధించిన 9 వ క్లాజులోని వివరములపై చిన్నచిన్న సవరణలనురించి చర్చ జరిగింది. ప్రభుత్వ అధీనంలోనికి తీసుకోబడిన పత్రములనకళ్ళను అప్పీలుచేయు పార్టీలకు అందచేయవలెనని సూచించుచూ భావ్యంగారు 2 వ సబ్ క్లాజుకు ఒక సవరణను ప్రతిపాదించిరి ఇది అంగీకరించని విశ్వనాథంగారు చెప్పిరి ఈ విషయమును శాసనంలో చేర్చుటకు బదులు నియమములలో చేర్చుట మంచిదని మంత్రిగారు చెప్పిరి. దానిపై భావ్యంగారు సవరణ నుపసంహరించుకొనిరి.

క్లాజ్యనల్ నిర్ణయముపై సబ్ జడ్జి కోర్టులో అప్పీలుచేయు హక్కుండవలెనని 8 వ సబ్ క్లాజుకు శ్రీ విశ్వనాథంగారొక సవరణ ప్రవేశపెట్టిరి. భావ్యంగారు బలపర్చిరి. రెవిన్యూ మంత్రిగారు అంగీకరించలేదు. సవరణను వోటుకు పెట్టగా వీగిపోయినది.

రైతులకు రైత్వారీ పట్టాలు

రైతులకు ఎట్టి స్థితిలో యెట్టి భూములపై రైత్వారీ పట్టాల నివ్వవచ్చునో వివరించు 10 వ క్లాజుపై సవరణల గురించి చర్చ జరిగింది. ఇంతిలో సభ ఫలహారము నకు విరమించినది

మధ్యాహ్నం చర్చ

ఎట్టి రాయితీ భూములపై ఎట్టి పరిస్థితులలో రైత్వారీపట్టాలను ఎస్టేటు రైతులకివ్వరాదో నిర్ణయించు 10 వ క్లాజులో కొన్నిరకములు సూచించబడినవి వానిలో మొదటి సబ్ క్లాజులో "రైతుకు పట్టాలు ఇచ్చినట్లైగాని, వ్యాయమునా ఇవ్వవలసినట్లైగాని" అను మాటలలో కొంచెభాగమును తొలగించవలెనని శ్రీ విశ్వనాథంగారు ప్రతిపాదించిరి. శ్రీ కె. భావ్యంగారు బలపర్చిరి. శ్రీ స్వామిశాస్త్రిగారు ప్రతిఘటించిరి. అశోకబోట్ల రైతుల కాళ్లుగురించి పత్రములు సరిగాలేవనీ, అందువలన ఈ మాటలు అవసరమనీ రెవిన్యూ మంత్రిగారు చెప్పి సవరణను అంగీకరించజాలమనిరి సవరణ వీగిపోయినది.

లంక భూములు

ప్రకటింపబడిన తేదీకి ముందు రైతు పానులోఉన్న లంక భూములపై రైత్వారీపట్టాలను రైతులకే ఇవ్వవలెనని సూచించుచూ మొదటి సబ్ క్లాజులో ఒక సవరణను శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు గారు ప్రవేశపెట్టిరి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు బలపర్చిరి. వెంకటగిరి రాజాగారు సవరణను ప్రతిఘటించిరి. లంకభూములకు తేరుమిధానపై అనలభిన్న చకతప్పదనీ, 1939 జూలై 1 వ తేదీ మొదలు ప్రకటింపబడు తేదీవరకూ రైతు అధీనంలోఉన్నచో ఆ లంకభూములపై రైత్వారీపట్టాలను రైతులకు ఇచ్చుట న్యాయమేనని రెవిన్యూమంత్రిగారు చెప్పిరి సవరణను వోటుకు పెట్టగా వీగిపోయినది

లంకభూములకు సంబంధించిన రెండవ సబ్ క్లాజును పూర్తిగా తొలగించవలెనని కొందరు, వాని అధీనంగురించి నిర్ణయించుటకు తేదీని 1939 జూలై 1 నుంచి 1945 జూలై 1 కి మార్చవలెనని కొందరు సవరణలు ప్రతిపాదించిరి. తిరిగి వెంకటగిరి రాజాగారు పల్లపుకోన సీతారామలక్ష్మమ్మగారు, తెన్నేటి విశ్వనాథం గారు బలపర్చిరి. రెవిన్యూ మంత్రిగారు అంగీకరించలేదు. కొన్ని సవరణలు ఉపసంహరించుకొనబడినవి కొన్నిటిని వోటుకు పెట్టగా వీగిపోయినవి అన్యాక్రాంతము చేయబడిన భూములపై హక్కును కొన్ని వారికి ఇచ్చి కాపాడవలెనని శ్రీ కాశీశ్వరరావుగారు ప్రతిపాదించిన సవరణ కూడా వీగిపోయినది.

భూమి ఆస్తికి గరిష్ఠ ప్రమాణం

శ్రీ కాశీశ్వరరావుగారు జమీందారీ లంక భూములమీద రైత్వారీ పట్టాలిచ్చుటలో భూములు స్వాధీనంచేసుకొనే రైతుకు 300 ఎకరములకు మించి పట్టాయివ్వరాదని సవరణ ప్రతిపాదించిరి. ఇందుకు కోట భూములను ఒక ఎకరం పల్లపుభూమికి 1½ ఎకరాలవంతునను పెట్టభూములు 2½ ఎకరముల వంతున లెక్కకట్టవలెననియు, ప్రతిపాదించిరి.

శ్రీ తెన్నేటి విశ్వనాథం శ్రీ నాగయ్యగార్లు సవరణను బలపరుస్తూ జమీందారులను రద్దుచేయుట జరిగినప్పటికీ పట్టాదారులే జమీందారుల వలెనే ప్రాబల్యమును పొందుటకు యీ బిల్లు అవకాశ మొసగుచున్నది గావున కనీసం యీ గరిష్ట పరిమాణము ఉంచుటకు రెవిన్యూ మంత్రిగారు తప్పక అంగీకరించవలెనని కోరిరి

శ్రీ వెంకటగిరి రాజాగారు సవరణను ఎదిరించిరి.

శ్రీ కె. వరదాచారిగారు ఒకే వ్యక్తి చేతుల్లో అనేకయకరాల భూములు ఉండుటకు ప్రస్తుతమాట అన్యాయమనని చెప్పి సవరణను బలపరచిరి.

శ్రీయుతులు రొక్కం రామమూర్తి యం. పట్టాభి రామయ్య దిరుమల్తి రామస్వామిగార్లు సవరణను బలపరచిరి శ్రీ తాతాచారిగారు సవరణను ఎదిరించిరి

మహబూబ్ అలీబేగ్ గారు యీ బిల్లు ముఖ్యంగా జమీందారీలను రద్దుచేసి ఎంతో సమ్మతపరిహార మివ్వరలెనే విషయమును మాత్రమే తలపెట్టుచున్నది. గనుక యిందులో భూముల గరిష్టపరిమాణమును నిర్ణయించవలసి నపుటలో అర్థంలేదనిరి.

రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు యీ బిల్లు జమీందారీలను రద్దుచేయుటకు మాత్రమే ఉద్దేశించుచున్నది కాని గ్రామిస్తు విధాన సంస్కరణమునకు యిప్పుడు భూమికాదలేదనియు కాంగ్రెసు అధిపానవర్గము సూచనలను అనుసరించియే ప్రస్తుతము యింతవరకు మాత్రమే తలపెట్టామనియు, పై రెండు సమస్యలను కలుపుటకు యీ బిల్లునందు పొస్యపడనియు గరిష్ఠ పరిమాణము నిర్ణయించుటకు కొత్తబిల్లు తేబడునని యు పలికిరి

శ్రీ కాశీశ్వర రావుగారి సవరణ ఓటు తగిలిపెట్టగా వీగిపోయినది.

ఆపైని 10 వ క్లాజు అంగీకరింపబడిన మీదట స్పీకరు సభను మరుసటి రోజు ఉదయం 11 గంటలకు వాయిదా వేసెను.

డా॥ సి. ఆర్. రెడ్డిగారు

22 వ తేదీరాత్రి 9-15 కు డా॥ సి ఆర్. రెడ్డిగారు బ్రిటిషు రాజ్యాల విశ్వవిద్యాలయాల పభావృత్తాంతములు మనదేశపు రేడియోద్వారా తెలిపెదరు.

కృష్ణాజిల్లా పుయ్యూరు సమీపంలోని గంపలంట గ్రామపంచాయతీవారు గాంధి జాతీయనిధికి నూరు రూపాయలు మంజూరు చేసిపంపిరి

గాంధీహత్య కేసు

పోలీసు ఉద్యోగి సాక్ష్యం

న్యూఢిల్లీ, సెప్టెం 20. ఈ కేళ గాంధీజీ హత్యకేసు విచారణలో సుక్రవారం నాడు సాక్ష్యమిచ్చిన ఢిల్లీ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు సర్దార్ జస్వంతసింగు గాంధీజీ ప్రార్థనా సమావేశములు జరుగుచోటు గురించి వర్ణిస్తూ ఆక్కడ యేర్పాటు చేయబడిన బందోబస్తు మొదలైనవాటిని తెలియజేసెను. అల్వార్ బడ్డెర్గల్ బొంబాయి బాష్ట్రీకాపవర్యుడు అందర్ ఖరత్ అయుధములను కొన్ని విషయమై కొందరు సాక్షులను కొన్ని వివరములను తెలియజేసిరి.

నేటి విచారణకు నారాయణ్ ఆప్టే, గోపాల్ గాడ్సే, విష్ణు కర్కరే, శంకర్ కిష్టయ్య హాజరైరి

సర్దార్ జస్వంతసింగ్ మధ్యాహ్నం సుక్రవారంనాడే అయినది కాని క్రాస్ పరీక్ష మాత్రం ఈ నెల 23 వ తేదీ నాడు జరిగినది. ఆప్టే వ్యాయవాది డాంగే క్రాస్ పరీక్ష చేయుచూ ఆయన యీ కింది విషయములు తెలియజేసెను.

ఢిల్లీపరిసరములో నేను గాంధీ హత్యకు కారణముపై శాయములను పరిశీలిస్తున్నప్పుడు వైద్యులెవ్వరూ ఆగా యాలు పరిశీలించుటలేదు అనాయములు విషయమై దాఖలుచేయబడిన నివేదికను నేనే తయారుచేసితిని. హత్యజరిగిన ప్రదేశపు చిత్రపటమును ఎం ఎల్. కపూర్ గీస్తుండగా నేను బిర్లాభవనంలో లేనుకాని, ఏవిధంగా గీయవలసినదీ కొన్ని సూచనలను ముందుగా యిచ్చి ఉన్నాను. 20 వ తేదీ బాంబుపెట్టిన ప్రదేశపు ఫోటో తీయవలసినదని కూడా నేను ఉత్తర్వు చేసియున్నాను.

నేను 1948 జనవరిలో నాలుగైదు సార్లు గాంధీజీ ప్రార్థనా సభలకు హాజరైనాను కాని భజనలో పాల్గొనలేదు. 1947 డిశంబరులో బిర్లాభవనంద్వార కాపలాదార్లు యేర్పరచబడిరి"

డాంగే కాపలాదార్లను పెట్టే అవసరం ఎమిటి?

సాక్షి బిర్లాభవనంద్వార అల్లరి జరగకుండా చూడటమే.

డాంగే. ప్రార్థన సభలదగ్గర ప్రదర్శనలు జరపటంకూడా అల్లరికిందనేవస్తుందా?

ప్రానిమాటర్ యీప్రశ్నకు అక్షేపించగా కోర్టువారు దీనిని వేయనివ్వలేదు.

డాంగే ఒక్కొక్కప్పుడు అల్లరులభయం రుద్రోశాలేమో ఉండవని మీకు తెలుసా?

న్యాయాధిపతి అతడి అభిప్రాయాలు నాకు అవసరంలేదు

మదన్లాల్ న్యాయవాది పెవర్జీ క్రాసు పరీక్ష చేయుచూ సర్దార్ జస్వంతసింగ్ ఈ కింది విషయములను తెలియజేసెను

"మదన్లాల్‌ను పార్లమెంటు స్ట్రీట్ పోలీసుస్టేషన్‌నుంచి సివిల్ లైన్స్ స్టేషనుకు నేను మార్పించితిని పార్లమెంట్ స్ట్రీటు స్టేషనులో ఉంటేగా ఒక్క న్యాయవాది మాత్రమే మదన్లాల్‌ను కలుసుకున్నాడు. ఆతరువాత ఢిల్లీనగర శేఠి స్ట్రీటు భువ్వర్ సింహేంద్రసింగ్ అతణ్ణి బొంబాయికి మార్పించెను. నేను జనవరి 21 వ తేదీన బొంబాయికి వెళ్లి మదన్లాల్ విషయమై దండు చేశాను. బొంబాయి డిప్యూటీ పోలీసు కమిషనర్ నగర్వాలా, బొంబాయి హోంమంత్రి మురార్జీదేశాయ్‌తో కాపాలేసు విషయమై మాట్లాడి ఉన్నాను. ఢిల్లీ పోలీసులకాస్తు తెలియజేసెను ముద్దాయిలను గుర్తించుటకై 21 తేదీ 22 మంది పౌరులను నేను ఢిల్లీనుండి బొంబాయికి మార్చి 21 వ తేదీన తీసుకునివెళ్లి సీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రీటు గ్రాన్ ఎదుట హాజరుపరిచితిని.

కెవర్జీ: బిర్లాభవనంద్వార పోలీసు కాపలా ఎందుకు పెట్టిరి?

సాక్షి: ఖజానాను అదుపులో ఉంచుటకూ, నేరములు జరుగకుండా మరుగుటకూ నేను ప్రార్థనాస్థలములకు ఎప్పుడు వెళ్లినను, గాంధీజీ కాయ్యతో చేసిన ఎత్తియిన వేదికమీద కూర్చునిఉండెడివాడు. ఆ వేదిక ఎత్తు దాదాపు 3 అడుగుల 10 అంగుళములు ఉండెడిది.

అనంతరం గ్వాలియర్ ఇన్ఫేరియల్ బ్యాంకులో హెడ్ క్లర్కుగా ఉంటున్న బాలకృష్ణన్నా సాక్ష్యమిస్తూ మూడ్డాయి డా॥ పర్‌మారే ఇచ్చిన వాగ్మూలాన్ని గ్వాలియర్ మేజిస్ట్రీటు అటల్ ఒక నీలి కవరులో నుంచి ఫిబ్రవరి 26 వ తేదీన తను బ్యాంకులో భద్రపరచెనని, తరువాత ఏప్రిల్ 6 వ తేదీన తిరిగి తీసుకొనెనని తెలియజేసెను.

ఆ తరువాత పూనా మునిసిపల్ ఆఫీసులో గుమాస్తా నాథురామ్ వాగ్‌మోడే సాక్ష్యమిస్తూ ఈవిధంగా తెలియజేసెను.

"బొంబాయి కాపలాదళములో 10, 12 ఏళ్లుగా సభ్యుడుగానున్న అందర్ ఖరత్ నేను ఎరుగుదును. 1948 జనవరిలో ఒక రోజు పొద్దున 9½, 10 గంటలమధ్య నేను ఖరత్ ఇంటికి వెళ్ళితిని. అప్పుడాయన నాకొక మూటను దాచమనీ, అడిగినప్పుడు తెచ్చిఇవ్వమనీ చెప్పి నాచేతికి ఇచ్చెను. దాని మీద నేను మా ఇంటికి ఎదురుగా ఉన్న ఒక దేవాలయంలో దాచితిని. నేను రాత్రిళ్లు ఆఫీస్లో పడుకునే వాడినికాబట్టి ఒక రోజున కొందరు పోలీసులు, పంచాయతీవార్లు, ఖరత్ కలిసి మా ఇంటికి వచ్చారు. తన మూటను తెచ్చి ఇవ్వవలసినదని ఖరత్ అడ్డగా నేను తెచ్చి వచ్చితిని. అప్పుడు పోలీసు ఉద్యోగి మూటను విప్పగా అందులో పరుపులను నేను చూచితిని నా ఇంట్లో మూటను దాచుటకు చోటు లేక దానిని గుడిలో దాచిపెట్టితిని నా భార్య పిల్లలు ఇంటి ప్రక్కనే పడుకునేవారు నేను వారినడుగలేదు."

వాగ్‌మోడే తరువాత పూనా మునిసిపల్ ఆఫీసులో మరొక గుమాస్తా అయిన హరిశ్చంద్ర శేషాలార్, సాక్ష్యమిస్తూ తనకు ఖరత్, అల్వార్ బడ్డెలు తెలుసనీ జనవరి రెండవ వారంలో ఒకరాత్రి ఖరత్ తన కొక సంచి దాచవలసినది చెప్పెనని తెలియజేసెను. తరువాత కొద్ది రోజులకు పోలీసులతో ఖరత్ వచ్చి సంచిని తీసుకొనెనని, పోలీసులు సంచిని తెరవగా రెండు పిస్టళ్లు, మందుగుండు సామగ్రి కనిపించెనని అతను చెప్పెను

ఆటుపిమ్మట పూనా ఇంజనీరింగ్ కాలేజి విద్యార్థి అరుణ్ గాంధీ సాక్ష్యమిస్తూ ఈ కింది అంశములను తెలియజేసెను.

"1948 ఫిబ్రవరి 8 వ తేదీన నన్ను, మరిఇద్దరు పంచాయతీ వార్లనూ పోలీసులు కంట్రోల్ రూంలో పోలీసుస్టేషనుకు పిలిపించి అక్కడ పోలీసు ఆఫీసులో ఉన్న ఇద్దరు వ్యక్తులు తమ పేర్లు అందర్ ఖరత్, దిగంబర్ బడ్గెలని తెలియజేసిరి. అప్పుడు ఖరత్ మమ్మల్ను వాగ్‌మోడే ఇంటికి తీసుకుని వెళ్లగా, వాగ్‌మోడే ఒక గోనెసంచీని తెచ్చెను. అందులో కొన్ని కన్ కాటన్ అచ్చులు, రెండు తుపాకులు, కొన్ని తీగెముక్కలూ, ఒక కాగితమూ, తెలి ఉన్నవి"

విచారణ నేటికి ముగిసినది.



అమెరికన్ మోడల్ రివాల్వర్ ఉచితము

ఈ రివాల్వర్లు అందమైనవి. కొలత 9 అంగుళ 15 బొమ్మలు అవసరమైన అమెరికన్ కాకతో కలిగి గంటకు ఆలోపేడర్ రివాల్వింగు రిమ్ము అమర్చబడినది కేవలం 6 నుంచి 50 గుండ్లవరకు గలదు. స్టాండర్డు, కౌబాయ్, హంటర్ మన్నుగ మంచుండి రక్షణకు, వీరిగా వాడుటకు కలిగిన శ్రేష్ఠము.

కళలు:-6 గుండ్ల 'డయల్' మోడల్.
నెం. 2222 రు 6-8-0.
నెం 3333 (క్రొత్తకళలు) రు 7-13-0.
నెం. 4444 (ప్రత్యేకకళలు) రు. 8-12-0.
నెం. 9999 (ప్రత్యేకముగా కొంచెపొడవు కలదు) రు 12-8-0. 50 గుండ్ల కిలిబరు. రు. 13-8.
అదనపు గుండ్లు 4 డజనుకు రు. 5 కేసుతో లోపలెట్టి పోస్టు ఖర్చులేకుండ ఇవ్వబడి ఇస్తి 1 కి రు. 1-4.
ఉపకరణములు-పై అన్నిరకముల రివాల్వరులలో మీ మూడవైనా ఖర్చు చేసి పంపగలరు. ఒక 50 గుండ్ల కిలిబ్రాలు. ఉచితముగా నివ్వబడును.

UNITED TRADERS

కుష్ఠు బొల్లి

వర్షకాల సేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులు, గ్యారంటీచికిత్స. క్యాటలాగుకు చిరునామా. శ్రీ వి. రెడ్డి, ప్రొప్రయిటరు. కె. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥గో॥జిల్లా.

మద్రాసు స్టాకిస్టులు.
కె ఎం షేక్. 2/3. ఎండర్‌రోడ్. మద్రాసు.

500 పౌనుల బహుమతి

పార్కర్ అండ్ డేవిస్ వారిచే తయారుచేయబడిన "ఓటోజన్" (వనౌషధి) సేవించిన మొదటి 24 గంటలలోనే జీవశక్తి, బలము అభివృద్ధిగాంచును. పురుషులైన స్త్రీలైన వారి నిజమైన వయసుకన్న 15,20 ఏండ్లు పడుచుగ కనిపింతురు బలహీనత, జ్ఞాపకశక్తి లేకుండుట, శరీరబలహీనత, రక్తహీనత్వము, చర్మరోగము, విచారము, నిద్రపట్టకుండుట, తలతిరుగుట, శారీరక, మానసిక బలిక మొదలైనవాటికి చక్కగ పనిచేయును. 3 మొదలు 4 అంగుళముల ఎత్తు పెరుగుదురు. తూకము 5 మొదలు 10 పౌనులవరకు పెంచును చెక్కిళ్లు కాంతిమంతమగును. మీ ఆకారము 100% బాగుపడును. చిన్నవాడు యౌవనంలో పలె మీ ముఖమండలము కాంతిమంతమై సంపూర్ణతనొందును. "ఓటోజన్" మీకండ్లకు తేజస్సునిచ్చి దృష్టినభివృద్ధి చేయును మీ చెక్కిళ్లకు, పెదవులకు గులాబివర్ణ మొసగును. తెలుపెక్కిన వెంట్రుకలు జీవితపర్యంతము శాశ్వతముగ నల్లబడును. జుట్టు రాలుట, నెరయుట, బట్టతల మొదలైనవాటికి ఓటోజన్ సిఫార్సు చేయబడినది. నూరేండ్ల వయసుమించిన ఒక రోగిష్టి పురుషునకు ప్రొఫెసర్ ఎ. పి. పార్కర్ చే "ఓటోజన్" వాడబడినది. ఒకసెల్లాస్లు ఈ అద్భుత ఔషధమును క్రమముతప్పకుండా సేవించినమీదట 100 ఏండ్ల వయసుగల వృద్ధు నుప్పదియేండ్ల యువకునివలె ఆరోగ్యవంతుడైనాడు. నటీనటులు యీ మందును సేవించి పెద్దవయసులోగూడ యౌవనోత్సాహముతో పనిచేయుచున్నారు. స్త్రీలు యౌవనదశలో "ఓటోజన్" సేవించిన. జీవితాంతమువరకు వారికి యౌవనశోభ చెడదు. నిరంతరము బాలికల లావణ్యమును కలిగియుందురు పురుషులకువారి యౌవనములో "ఓటోజన్" సేవన, ఆకాలవృద్ధాప్యము రాకుండ నిలుపును. కారువల్లని జుట్టు నిచ్చును. వికసితముఖము, సంపూర్ణారోగ్యమును కలిగియుందురు. తమ వయసుకన్న అనేకయేండ్లు పడుచుగ కన్పింతురు. ఇది ఇరువదియవ శతాబ్దపుపరిశోధన. ప్రపంచపు అద్భుతాల్లో ఎనిమిదవది. స్త్రీలు "ఓటోజన్" సేవించినమీదట గులాబిమొగ్గలవంటి సౌందర్యమును, మోహనకరమైన యౌవనమును పొందుదురు. "ఓటోజన్" సేవించ ప్రారంభించిన స్త్రీ పురుషులకు తేజోవంతమైన అదృష్టపురోజులు భవిష్యత్తులో గలవు. వెంటనే "ఓటోజన్" సేవించుటకు ప్రారంభించి నూరేండ్లవరకు యౌవనారోగ్యదార్ఢ్యముల ననుభవింపుడు వైద్యశాస్త్ర చరిత్రలో కని విని యెరుగని అద్భుత పరిశోధన. వెంటనే "ఓటోజన్" తీసుకొనుటకు ప్రారంభించి ఫలితముల గమనింపుడు. మీరు పరీక్షించి చూచుటకు ముందు మీ తూకమును, అద్దములో రూపము నొకసారి చూచుకొనుడు. తర్వాత "ఓటోజన్" గుణములను మీకే ప్రశంసిస్తారు.

ఇండియాలో "ఓటోజన్" వ్యాప్తిపరచుటకు, కొలదికాలమువరకు, డైరక్షనుతో పెట్టె 1-కి జలరు 5/- మాత్రమే కొలదికాలము తర్వాత అసలు జలరు 30/- చార్జిచేయబడును. ప్రస్తుత పరిస్థితుల మూలమున కొలది స్టాపు మాత్రమే గలదు. కనుక లేపటికి ఆలస్యము కావచ్చును. నేడే ఆర్డరు చేయండి. గ్యారంటీ: మా అత్యద్భుతమైన నూతనప్రక్రియ నిష్ఫలమైనదని ఋజువుచేయు ఏ శాస్త్రజ్ఞునికైనా, వైద్యునికైనా లేదా ఏ మనిషికైనా 500 పౌనులు రొక్కపూర్వకముగా బహుమతి ఈయబడును గమనింపు ఇతర రెజువినేటర్లవలె గాక "ఓటోజన్" దాని కదే పాటి శీతల, సమశీతల వాతావరణములలో సరి ఉష్ణప్రదేశపు పేపరిగాడ్సులలో గూడ సమానముగా మంచి ఫలితముల నొసంగును. ఉడుకుతెత్తే లేపని తీక్ష్ణపు లెండలలో మీరు అతిగా నీరసపడినపుడు "ఓటోజన్" మంచి బలప్రవర్తినిగా పనిచేయును.

లాహోరునుండి మా బ్రాంచిని ఎత్తివేసితిమి. 1947-వ సం॥ అగస్టు 15-వ తేదీన మా ఆఫీసును ఇంగ్లండునుండి ఇండియాకు మార్చితిమి ప్రఖ్యాత కెమిస్టులవద్ద దొరకును. లేదా పరిచారి దినువారివద్ద లభించును.

"ఓటోజన్ లాబొరేటరీస్" ప్రొప్రయిటర్సు, పార్కర్ & డేవిస్, పోస్టుబాక్సు నెం. 417, బొంబాయి.

FLY BY 10A
INDIAN OVERSEAS AIRLINES LTD.
to
BOMBAY
బిటిబుకింగ్ ఆఫీసు,
కనక బిల్డింగ్సు,
26, బ్రాండ్‌రోడ్,
మద్రాసు.
టెలిఫోన్ 84490
STAR LINE
Fly your freight.

మదరాస్ అండ్ సదరన్ మరాటా రైల్వే.

నోటీసు

అక్టోబరు 1-వ తేదినుండి చేయబడు సైడ్ టేబిల్సులో సవరణలు ఇవుడు 1948-వ సంవత్సరము నవంబరు 1-వ తేది నుండి గానింపబడును

దట్టమగు... సుందరమగు శిరోజములకు... వాడుడు

'వాసెలీన్'
హెయిర్ టానిక్
స్త్రీలకు మరియూ పురుషులకు

యు.ఎస్.ఎ. ఫౌంటెన్ పెన్నుల్లో ఉచితం
అందమైన చేతిగడియారము 20-8-0

పెద్దరకపు స్విచ్‌లివర్ మెకానిజము
5 ఏండ్లు గ్యారంటీ

4 రాళ్ల 'ఫ్లాట్' ఆకారము	రు 20-8-0
15రాళ్లు, చిన్నసైజు 'ఫ్లాట్'	రు 25/-
15లేక 7 రాళ్ళు రోల్డ్‌గోల్డు	రు 50/-
5 రాళ్ళు స్టైలిష్ లేడీస్	రు 38/0
5 రాళ్ల రోల్డ్‌గోల్డు	రు 65/-

పైగడియారములలో పేరైనవు సెంటర్ సెకండ్-లేదియం కలిగియున్నయెడల రు 5/ అదనము.
కొన్నలోపలి రెక్కాంగులర్ కత్తుగలది.
5 రాళ్ళు క్రోమియం కేసు. రు 35/- రోల్డ్‌గోల్డు రు 45/- 7 రాళ్ళు క్రోమ్ రు 45/- రోల్డ్‌గోల్డు రు 60/- 15 రాళ్ళు రోల్డ్‌గోల్డు రు 80/-
అలారంపైనీసులు రు 18/-మేలిరకము రు22/-
పెద్దరకము రు 25/- బిగ్‌బెన్ రు 52/-
ఫౌంటెన్ కలములు రు 3-8-0 మీడియం రు 4-8-0 మందిరకము రు 8-8 0 తపాలాఖర్చు అదనము.3 పెన్నులు లేక 3 వాచీలు ఒకసారిగా కొనుగోలుకి రు 3-8-0 విలువగల ఒక ఫౌంటెన్ కలము ఉచితము.

PIONEER WATCH Co P.B. 11428 Calcutta
Show Room 318-A. Chittaranjan Avenue.

చిత్రకోట ఉబ్బసం మందు
"చిత్రకోట అస్థమా బాటి," ఉబ్బసమును ఒక్కసారితో కుదుర్చును. 18-10-48 పూర్తిమనాడు కుళోపలేము. తాలుకు ఇంగ్లీషులో వ్రాయుడు
MAHATMA MAUNI BABA,
Ayurvedic Ashram, Chitrakot
Dist Banda. U. P.

ధనకామేశ్వర లేహ్యం
ది మేహములు, నిక్కాక, నివృత్తువ, శుక్ల, అతిమూత్రము, మొదలగువాటిని కలిగించి బలమును వీర్యపటుత్వమును అందరిలో అద్భుతమైనది 2 డబ్బీలు చాలుమళ్ళ మల డబ్బి రు 2/- పోస్టేజి ప్రత్యేకము
. సి. ఏ. అండ్ కంపెనీ.
వేదసమాజం, పెరిదేపి. (నెల్లూరుజిల్లా)
ఫోన్: 7 పీపుల్ మొదలియారు, మద్రాసు

నెయ్యి వ్యాపారసంస్థ సమావేశం

దౌలత్రామ్‌గారి ఉపన్యాసం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20 భారత ప్రభుత్వ ఆహార వ్యవసాయ శాఖామంత్రి జయరాందాస్ దౌలత్రామ్‌గారు నేడిక్కడ నెయ్యి వ్యాపారసంస్థ 6 వ సమావేశమును ఉపక్రమించుచూ ఇట్లు ఉపన్యసించిరి:—

"భారతీయులు ఉపయోగించే ఆహార పదార్థములలో నెయ్యి చాలా ప్రధానమైనది; పరిశుద్ధమైన నెయ్యి, పుష్కలమైన ప్రమాణంలో, ప్రజలందరికీ లభ్యపడునట్లు చూడవలెనని భారత ప్రభుత్వం ప్రయత్నించుచున్నది. ప్రతి వ్యక్తికీ ఆరోగ్యకరమైన ఆహారమును అవసరమైనంతగా సమకూర్చడం ఎలాగా అన్నదే, ఈనాడు ప్రభుత్వమును ఎదుర్కొనుచున్న సమస్యలలో కల్లా గురుతరమైనది. ఆహార ధాన్యములు కొరతగా ఉంటున్న ఈ సమయంలో పాలు, వెన్న, నెయ్యి వంటి కొవ్వు పదార్థములను వీలైనంత అధికంగా ఉత్పత్తి చేయుటకు ప్రయత్నించవలెను. దేశంలో ఇప్పుడు ఉత్పత్తి అవుతున్న పాలను ప్రజలందరికీ సమానంగా పంచినట్లయితే, మనిషికి రోజుకు 6 ఔన్సుల కన్న ఎక్కువపాలు దొరకవు. పాశ్చాత్య దేశములలో ఇంచుమించు అన్నింటిలోనూ, సగటున మనిషికి భారతదేశంలో గొరుకుతున్నదానికి పదిరెట్లయినా పాలు దొరకుతున్నవి.

మన దేశంలో పాల విషయంలో పరిస్థితి ఎలాఉన్నదో నెయ్యి విషయంలో కూడా అలాగే ఉన్నది. నెయ్యికి చాలా గిరాకీ ఉండుటచేత, దానిని కల్తీ చెయ్యడం ప్రతిచోటా వర్తకులకు పరిపాటి అయిపోయినది. నెయ్యి కల్తీచేసి ఆర్జించుట వలన, ఘరానా వ్యాపారస్థులు నష్టపోవడమే గాకుండా ప్రజల ఆరోగ్యము పాడైపోతున్నది దేశంలో ఈ విధమైన దగా వ్యాపారమును నివారించ గలందులకై ప్రభుత్వం 1938 లో, నెయ్యి నమూనాలను పరీక్షించి రకాలవారీగా వ్యాణ్యమును నిర్ణయించుటకు ఒక అధికార సంస్థను నెలకొల్పెను. ఈ సంస్థ పేరు అగ్రికల్చరల్ మార్కెటింగు అథారిటీ. వీరు తమకు పరీక్షార్థం వచ్చిన నెయ్యి శుద్ధమైనదో కాదో, అది ఏరకమునకు చెందినదో, సూచిస్తూ డబ్బామీద ఒక ముద్ర వేస్తారు. ఈ ముద్రకే అగ్మార్క్ ముద్ర అని పేరు వచ్చినది. ఈ విధంగా 1938 లో 30 వేల నమూనుల నెయ్యి కల్తీలేని నెయ్యి అని అగ్రికల్చరల్ మార్కెటింగు అథారిటీవారు గ్యారంటీ చేసిరి. గత సంవత్సరం, ఈ సంస్థ మొత్తం 2½ లక్షల టన్నుల నెయ్యికి కల్తీలేనినెయ్యి అనిచెప్పి, అగ్ మార్కు ముద్రవేసింది.

1938 లో కన్న 1947 లో, అగ్ మార్కు ముద్రవేసిన నెయ్యిప్రమాణం ఎక్కువైనమాట నిజమే. కాని 1947 లో కల్తీ లేనిదని ఋజువైన ఈ 2½ లక్షల టన్నుల నెయ్యికూడా, దేశ మొత్తంమీద ఉత్పత్తి అవుతున్న దానిలో నూరింట 22 వంతుల కన్న ఎక్కువఉండదు ఈ విషయం గమనించినచో, ఈ సంస్థ ఇంకా ఎంత శైశవదశలో ఉన్నదీ తేలికగా బోధపడగలదు.

అగ్మార్కు సంస్థను శాఖోపశాఖలుగా దేశం నాలుగుమూలలకు వ్యాపింపజేసినచో గాని, ఉత్పత్తిఅవుతున్న నెయ్యినంతను, పరీక్షించుటకు సాధ్యముకాదు. పరీక్షించుచున్న నమూనాలలో ఇంచుమించు సగం కల్తీలేనివని తేలుచున్నది. ఇది చాలా శోచనీయమైన పరిస్థితి; ఈవిధంగా కల్తీ చేసిన దొంగవ్యాపారం చేయుచున్న వర్తకులను మనకోర్టులు నేరం రుజువైనా కొద్దిపాటి జరిమానాలు విధించి తేలికగా వదిలివేయుచున్నవి, ప్రజారోగ్యమునకు వ్యాపార మర్యాదలకూ భంగకరంగా ప్రవర్తించుచున్న ఈ నేరస్థులపై మన మాజిస్ట్రేటులనిర్దాక్షిణ్యంగా శిక్షలువిధించి, ఇట్టి దురాచారములను ఇకనైనా రూపుమాపుటకు ప్రయత్నించవలెను. రాష్ట్ర ప్రభుత్వములు ఈ విషయంలో మనపటికన్న అనేకరెట్లు శ్రద్ధగా కృషిచేయుట అవశ్యకం. గ్రామసీమలలోని నెయ్యిఉత్పత్తిదారులందరూ తమలోతాము సహకార సంస్థలను ఏర్పాటుచేసుకొని, వాటిద్వారా తమ సరుకుయొక్క వ్యాణ్యమును పరిశీలింపజేసుకొని వ్యాపారము సాగించుచుండవలెను" దౌలత్రామ్‌గారు ఉపన్యాసమును చాలించుచూ, ఈ సంస్థ ఇకనుంచీ నెయ్యి ఉత్పత్తిదారులకూ వినియోగదారులకూకూడా తమ సమావేశములలో ప్రాతినిధ్యం ఇవ్వగలదని ఆశించుచున్నామనీ, అన్ని పక్షములవారు సంయుక్తంగా సంప్రతింపులజరిపి నిర్ణయములకు వచ్చినయెడల, వాటికి ఎక్కువ ప్రాధాన్యముండునని, సూచించిరి.

భారత వ్యవసాయమంత్రి ప్రారంభోపన్యాసము అయినమీదట కార్యక్రమములోని అంశములను అలోచించి నిపార్శ్వలను చేయుటకుగాను సభ మాడుకమిటీలుగా మారెను. సభ మంగళవారము మధ్యాహ్నము సమావేశమగును ప్రభుత్వ వ్యవసాయశాఖ కార్యదర్శి అధ్యక్షత వహించెను. ఆరోగ్యశాఖ మార్కెటింగు ఉద్యోగులు కాకా అన్నిప్రాంతములనుండి వందమంది ప్రతినిధులు వచ్చిరి.

హైదరాబాద్ సమస్యపై భద్రతామండలి చర్చవాయిదా

హైద్రాబాద్‌ప్రతినిధికోరికకు మండలిఅంగీకారం

పారిస్, సెప్టెంబరు 20 ఇండియా హైదరాబాదుల తగాదానుగురించి(లోగడ హైదరాబాద్ చేసిన ఫిర్యాదునుపరించి) భద్రతామండలి ఈవేళ కొంత చర్చజరిపిన మీదట చర్చ కొన్నిరోజులవరకూ వాయిదాపడినది భద్రతామండలి అధ్యక్షుడు హైదరాబాద్ ప్రతినిధి జహీర్ అహమ్మద్‌ని వాదము కొనసాగించమనగా అతడు నిజాము యుద్ధవిరమణ చేయుమని ఉత్తరువు చిచ్చినట్లు భారతసైన్యములు హైదరాబాద్ నగరంలోనికి ప్రవేశించినట్లూ తెలియవచ్చినదనీ, కాబట్టి తన ప్రభుత్వం దీనినుండి రూఢియైన సందేశము వచ్చువరకు, కొద్దిరోజులు చర్చను వాయిదా వేయవలెననీ, కోరెను. హైదరాబాద్‌పై భారతసైన్యములు దండెత్తుటవలన మతకలహములేమో రేగలేదన్న అంశమును గమనించవలెననీ, భారతసైనికుల పత్రిపత్తర వలన భవిష్యత్తులో పొరపాట్లేమీ లేకుండా ఉండునని ఆశించుచున్నాననీ తెలియజేసెను.

భారత ప్రతినిధి ఆర్కాట్ రామస్వామి మొదలియార్‌గారు భద్రతామండలిని హెచ్చరించుచూ "భారతప్రభుత్వం హైదరాబాద్ ప్రజలే తమ భవిష్యత్తును నిర్ణయించుకొనవలెనని నిర్ణయించినది. ఐక్యరాజ్య ప్రణాళిక ప్రజలనే పరిగణిస్తున్నదికాని ప్రభువులవిషయమే ఎత్తటం లేదు. హైదరాబాద్ ప్రజల అభిప్రాయమే సెగ్గరలెనని భారతప్రభుత్వం పదేపదే ఉద్ఘాటించినది" అని అనెను ఈ అంశమును అమెరికన్ ప్రతినిధి హర్షించెను. ఫిర్యాదును ఉపసంహరించుకో వలసినదని నిజాము తన ప్రతినిధులకు భారతప్రభుత్వముద్వారా పంపిన తాఖీదునుకూడా మొనలియార్‌గారు ప్రతినిధివర్గ కార్యదర్శికి సమర్పించిరి దానిమీదట యథార్థ పరిస్థితుల విషయమై మండలి సభ్యులకు వివరములు తెలిసే అవకాశం ఇచ్చుటకునూ, హైదరాబాద్ ప్రతినిధివర్గమునకు తమ ప్రభువుదగ్గరనుండి తాఖీదు రూఢిగా అందే అవకాశము నిచ్చుటకును, చర్చ కొన్నిరోజులవరకూ వాయిదా వేయబడినది.

చర్చలో అర్జెంటీనా, కొలంబియా ప్రతినిధులు

ఇండియాను అతీతత్వంగా విమర్శించిరి.

చర్చా వివరములు

భద్రతామండలి ఇండియా - హైదరాబాద్‌ల తగాదాను చర్చించుటకు ఈ వేళ నిశ్చయించినందున అధ్యక్షుడు సర్ అలెగ్జాండర్ కాడోగన్ చర్చను ప్రారంభిస్తూ, సంస్థానంలో నూతన పరిణామాలనుగురించి తనకు అధికారికత్యా వార్త లేమీ తెలియరాలేదని చెప్పి, హైదరాబాద్ ప్రతినిధిని మాట్లాడవలసినదని కోరెను. దానిమీదట అతడీ కింది విధంగా ప్రసంగించెను

"నిజాము యుద్ధవిరమణ ఉత్తరువుల నిచ్చినట్లూ, భారతసైన్యములు హైదరాబాద్ నగరములో ప్రవేశించినట్లూ తెలుస్తున్నది. ఈ వార్తలు అధికారికత్యా రూఢి అయేవరకూ, ప్రస్తుత పరిస్థితులలో చర్చను కొన్ని రోజులు వాయిదా వేయవలసినదని నేను కోరుతున్నాను. హైదరాబాదుపై భారత సైన్యములు దండెత్తినప్పటికీ మతకలహములు చెలరేగలేదని నేను గమనించితిని భారత సైన్యాల సత్ప్రవర్తనవలన భవిష్యత్తులో ఇరుపక్షములవారికీ పొరపాట్లేమీ కలుగుండా ఉండునని ఆశిస్తున్నాను. భిరతఖండానికంతటికీ అతి ముఖ్యమైన ఈ పరిస్థితులలో ఇండియా, హైదరాబాదుల శ్రేయస్సులకూ, ఐక్యరాజ్య సమితి అధికారమునకూ తగిన సమాధానం కుదరగలదని హైదరాబాద్ ప్రతినిధివర్గం ఎంతగానో ఆశిస్తున్నది. నిజాము ప్రభువు దగ్గరనుండి మాకు ఇదమిద్ధమన్న ఉత్తరువు ఏదీ రాలేదు"

భారత ప్రతినిధివాదం

అంతట భారత ప్రతినిధి సర్ ఆర్కాట్ రామస్వామి మొదలియార్‌గారు ఈ కింది విధముగా ప్రసంగించిరి

"హైదరాబాద్ ఫిర్యాదును ఉపసంహరించుకోవలసినదని నిజాము తన ప్రతినిధి వర్గమునకు జారీ చేసిన ఉత్తరువును హైదరాబాద్ ప్రతినిధి వర్గమునకు అందజేయుటకు నేనెంతో ప్రయత్నించితిని. భద్రతా మండలిలో తన ప్రతినిధి వర్గనాయకునికి నిజాము ఒక ఉత్తరువును వ్రాయగా ఆది హైదరాబాద్‌లో భారత ప్రతినిధి వద్దనుండి భారతి ప్రభుత్వము ద్వారా నాకు అందినది. ఆ ఉత్తరువు ఈ విధముగా నున్నది. "భద్రతామండలిలో హైదరాబాద్ చేసిన ఫిర్యాదును ఉపసంహరించ వలసినదని మీకు నేను ఆజ్ఞాపించుచున్నాను" ఈ ఉత్తరువు పై నిజాం సంతకము చేసెను. దీనిని నేను హైదరాబాద్ ప్రతినిధి వర్గమునకు అంద చేయుటకు ఎంత ప్రయత్నించినను సాధ్యపడనందున అప్రతినిధివర్గ కార్యదర్శికి అంద జేసితిని.

ఇండియా ఒత్తిడిలేదు

హైదరాబాద్ భద్రతామండలికి చేసిన ఫిర్యాదును ఉపసంహరించుమని భారత దేశం నిజామును ఒత్తిడి చేయలేదు. నిజామే తనకు తానై స్వయముగా, మా సైన్యములు హైదరాబాద్ చేరుటకు ముందే తన ఫిర్యాదును ఉపసంహరించు కొనెను. నిజమునకు నిజాం ఆహ్వానము మీదనే భారత సైన్యములు హైదరాబాదులో ప్రవేశించినవి నిజాము సైన్యములు, భారత సైన్యములు కలిసి సంస్థానములో శాంతి భద్రతలను కాపాడుచున్నవి ఎక్కడో కొందరు రజాకార్లు ప్రతిఘటించటం తప్ప సంస్థానమంతటా పరిస్థితులు ఆదుపులోకి తీసుకొనిరాబడినవి. సంస్థానంలో జరుపబడుతున్న ఘాతుక కృత్యాలను నివారించుటకూ, పరిహార్హ సంఘటనలద్వారా ఖండమంతటా అశాంతి వ్యాపించకుండా పరిహార్హ సంఘటనలను నివారించుటకూ మాత్రమే భారత సైన్యములు సంస్థానములో ప్రవేశించినవి.

మా దృష్టిలో, భద్రతామండలి ఎదుట ఇటువంటి ఫిర్యాదుచేయు అధికారము హైదరాబాదుకులేదు. ఈ సందర్భములో భద్రతామండలి తీసుకోవలసిన చర్యను నిజాం తన ప్రతినిధివర్గానికి పంపిన తాఖీదు సుస్పష్టంగా తెలియజేస్తున్నదనే మేము భావిస్తున్నాము."

అమెరికా ప్రతినిధి ప్రసంగం

అనంతరం అమెరికా ప్రతినిధి డా॥ ఫిలిప్ జెస్సప్ ఈ కిందివిధంగా మాట్లాడెను.

"గత కొద్దిరోజులలోనూ జరిగిన సంఘటనలు అసలు అంశంలో మార్పులను తీసుకునిరాలేదు. ఉభయ ప్రతినిధుల ప్రసంగాలూ చాలా క్లుప్తంగా ఉన్నవి. భద్రతామండలికి వివాదస్థ విషయమై పూర్తి వివరాలను తెలియజేయడం జరగలేదు. పరిస్థితులలో కలిగేమార్పులన్నిటినీ ఉభయ ప్రతినిధులు ఎప్పటికప్పుడు భద్రతా మండలికి తెలియజేయవలెను.

భారతదేశంలో హైదరాబాద్ కు ఉండవలసిన సంబంధం విషయములోనూ, ఆంతరంగిక ప్రభుత్వ స్వరూపం విషయములోనూ, హైదరాబాదు ప్రజలే తమ భవిష్యత్తును—భారత సైన్యములు శాంతిని నెలకొల్పినమీదట-నిర్ణయించుకోగలరని భారత సైన్యాధికారులు చేసిన ప్రకటన కూ ప్రభుత్వము వాకర్షించినది. ఈ ప్రకటనను భారత ప్రభుత్వం ఆచరణలో పెట్టుకూ, భద్రతా మండలికి కాక, ఐక్యరాజ్యసమితి ప్రణాళిక ప్రభ్యులందరునూ ప్రధానంగా గమనించ వలసిన విషయమును నుడివిన దనుటలో మా ప్రభుత్వమునకు ఎట్టి సందేహమూ లేదు"

అధ్యక్షుని సూచన

ఆ పిమ్మట అధ్యక్షుడు కాడోగన్, హైదరాబాద్ ప్రతినిధి వర్గమునకు తమ ప్రభుత్వము దగ్గరనుండి అధికారికత్యా ఉత్తరువులు వచ్చుటకై ఎదురుచూస్తూ రెండు మూడు రోజులు చర్చను వాయిదా వేయవలెనని సూచించెను.

రాగల కొద్దిరోజులలో హైదరాబాద్ ప్రతినిధి వర్గ నాయకుడు నవాబ్ మొయిన్ నవాజ్ జంగ్ భద్రతా మండలికి యథార్థ పరిస్థితులను తెలియజేయ కలుగునని ఆయన ఆశను ప్రకటించెను.

ఇండియా జవాబు

దీనికి సమాధానమిస్తూ భారత ప్రతినిధి రామస్వామి మొదలియార్ ఈ కింది విధముగా మాట్లాడెను

"హైదరాబాద్‌లో జరిగే మార్పులకు సంబంధించి, శాంతి భద్రతలను నెలకొల్పి ప్రజాభిప్రాయానికి అనుగుణంగా ప్రభుత్వాన్ని ఏర్పరచటానికి తాము తీసుకొనే చర్యలను గురించి భారత ప్రభుత్వమే భద్రతామండలికి అనుదిన పరిణామములతో సహా తెలియజేయగలము. భద్రతామండలి హైదరాబాద్ ఫిర్యాదును తన కార్యక్రమము నుండి వెంటనే తొలగించుట కష్టం కావచ్చునేమో కనుక ఈపద్ధతిని సూచించితిని.

హైద్రాబాద్‌లో ప్రజాభిప్రాయమే నెగ్గవలెనని భారతప్రభుత్వం కోరుచున్నది. ఐక్యరాజ్యసమితి ప్రణాళిక "ప్రజలమైన మేము" అన్న మాటతోనే ప్రారంభమౌతున్నదికాని "ప్రభువులమైన మేము" అని కానీ "పరిపాలకులైన మేము" అని కాని ప్రారంభంకాలేదు. హైద్రాబాద్ ప్రజలు స్వేచ్ఛగా తమ భవిష్యత్తును నిర్ణయించుకోవచ్చునని మేము పదేపదే చెప్పియున్నాము

హైద్రాబాద్ పైకి భారత సైన్యములు నడచుటకు ముందు భారత పిలాని చేసిన ప్రకటన దీనిని స్పష్టపరుస్తున్నది. సంస్థానంలో శాంతిభద్రతలను నెలకొల్పి, ప్రజాభిప్రాయాన్ని వ్యక్తపరిచే ప్రభుత్వం ఏర్పడే అవకాశం కలిగించిన తర్వాత భారత సైన్యములు ఒక్క తుణమైనా హైద్రాబాద్‌లో ఉండవని ఆయన ప్రకటించెను. ఈప్రకటన చేసినప్పుడు మేము ఊహించినదానికన్నా పరిస్థితులు చాలా మెరుగుగా ఉన్నవి. హైద్రాబాద్‌లోని ప్రభుత్వశాఖలన్నీ కూడా శాంతి రక్షణ కార్యక్రమంలో మా సైన్యాలకుతోడ్పడుతున్నవి. అర్జెంటీనా కొలంబియాల విమర్శ

అతర్వాత అర్జెంటీనా ప్రతినిధి డా॥ అర్సే భారతదేశమును ఈ కింది విధంగా విమర్శించెను "హైదరాబాద్ సమస్యలో జరిగిన మార్పులు ఆశ్చర్యం కలిగిస్తున్నవి భద్రతామండలికి విషయాలు తెలియజేస్తానన్న భారతప్రతినిధి ఇంతవరకూ ఆపనిని చేయలేదు. భద్రతామండలి ప్రస్తుతం దానిని తన కార్యక్రమంనుండి తొలగించలేదు భారతసేనాని చేసిన ప్రకటనను భారతీ ప్రతినిధి ఉదహరించెను. నాకు చూస్తే హైదరాబాదుపై భారతసేనలదాడి అబిసీనియాపై ఇటలీసేనల దాడివలెనే ఉన్నది హైదరాబాద్‌లో ప్రజాభిప్రాయం అని ఇండియా అంటుందేకాని అక్కడి అల్పసంఖ్యాకుల విషయమే ఎత్తటంలేదు అయినప్పటికీ దక్షిణాఫ్రికాలో అల్పసంఖ్యాకులయిన భారతీయుల విషయం తెగ వింటున్నాము హైదరాబాద్ ఫిర్యాదును మండలి కార్యక్రమం నుండి తొలగించకూడదు."

ఈ ప్రతిపాదనను కొలంబియా, సిరియాలు సమర్థించినవి. సిరియా ప్రతినిధి హైదరాబాదుకు భద్రతామండలి ఒక విచారణ సంఘమును పంపవలెననికూడా సూచించెను.

కెనడా సద్భావం

కెనడా ప్రతినిధి మెక్‌నాటన్ ఈకింది విధంగా మాట్లాడెను "హైదరాబాద్ పరిస్థితులు అభివృద్ధి చెందినవనీ, ఉభయులకు సమాధానం కుదిరే అవకాశాలు ఎక్కువయినవనీ కనిపిస్తున్నది. ఫిర్యాదును కార్యక్రమంలో ఉంచవలెనా తొలగించవలెనా అన్నవిషయాన్ని మండలి ఇప్పుడు ఆలోచించనక్కరలేదు భారత ప్రతినిధి ప్రసంగం ఎంతో సంతృప్తికరంగా ఉన్నది"

సిరియా ప్రతిపాదన విషయమై ఇప్పుడు చర్చించ నవసరంలేదని కాడోగన్ సూచించగా అందరు అంగీకరించిరి. వివరములన్నీ తెలియగానే తాను తిరిగీ సమావేశము కేర్పరచెదనని అతడు చెప్పిన మీదట చర్చ కొన్నిదినములవరకూ వాయిదాపడెను

సంస్కృత విద్యార్థులకు ఉపకారవేతనం

తిరుపతి దేవస్థానం కమిటి తీర్మానాలు

తిరుపతి, సెప్టెంబర్ 19 తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీ నేడు సర్వోపతి వారాయణస్వామి చెట్టిగారి అధ్యక్షతను సమావేశం అయినది. హైదరాబాదు సంస్థానంపై భారతప్రభుత్వంవారు జరిపిన "పోలీసు చర్య" లు విజయవంతమైనందుకు ప్రధానామాత్యుడు పండిత సెహ్రూగారికిన్ని ఉపప్రధానామాత్యుడు పటేల్‌గారికి అభినందనములు, సైన్యాధికారులకు తమ సంతోషం వెలిబుచ్చుచూ ఒక తీర్మానంచేసిరి శ్రీ వెంకటేశ్వరస్వామి, దేవాలయము మొదలైన వాటిలో విశేష పూజలు జరుపుటకున్ను, ఆ బాధకరణాలయము, వీధుల శుభ్రకరణాలయములలో విందు జరుపుటకుగాను రూ. 100/-మంజూరు చేసిరి

శ్రీ వెంకటేశ్వర ప్రాచ్య కళాశాలలో సంస్కృతకళాశాల విద్యార్థులకు కూడ, ఆగమ, వేదకళాశాల విద్యార్థులవలె ఉపకార వేతనములు ఇవ్వవలెనని, అదికూడ సహపంక్తిభోజనమునకు సమ్మతించిన వారికే యీ విద్యా సంవత్సరమునకు మాత్రమే యివ్వవలెనని ఒక తీర్మానము చేసిరి.

తిరుపతి దేవస్థానం అధ్యర్థనమున ఒక చెవుడు-మూక పాఠశాలను, రు. 16,000/- ఖర్చుతో పెట్టవలయునని కమిటీ సభ్యుడు శ్రీ బి. పి. రామస్వామి వాయుడుగారు ఇచ్చిన సలహాను కమిటీవారు అంగీకరించలేదు.

[illegible] లక్షల రూపాయల ఖర్చుతో శ్రీ వెంకటేశ్వరస్వామివారికి చేయించిన మహారథమును రాబోవుబ్రహ్మోత్సవములో వుపయోగించుటకు కమిటీవారు తీర్మానించిరి.

బ్రహ్మోత్సవము అక్టోబరు 4 నుండి జరుగును.

గవర్నరుకి కార్పొరేషను సన్మానం

మదరాసు గవర్నరు భావనగరు మహారాజాగార్కి 24 వ తేదీ సాయంకాలం కార్పొరేషను సంఘంలో సన్మాన మొసంగబడును. రాత్రి 10 గంటలకు అచటి ఉపన్యాసములు మదరాసు రేడియో ద్వారా వినిపించబడును.

నంలో శాంతిభద్రతలను నెలకొల్పి, ప్రజాభిప్రాయాన్ని వ్యక్తపరిచే ప్రభుత్వం ఏర్పడే అవకాశం కలిగించిన తర్వాత భారత సైన్యములు ఒక్క తుణమైనా హైద్రాబాద్‌లో ఉండవని ఆయన ప్రకటించెను. ఈప్రకటన చేసినప్పుడు మేము ఊహించినదానికన్నా పరిస్థితులు చాలా మెరుగుగా ఉన్నవి. హైద్రాబాద్‌లోని ప్రభుత్వశాఖలన్నీ కూడా శాంతి రక్షణ కార్యక్రమంలో మా సైన్యాలకుతోడ్పడుతున్నవి. అర్జెంటీనా కొలంబియాల విమర్శ

అతర్వాత అర్జెంటీనా ప్రతినిధి డా॥ అర్సే భారతదేశమును ఈ కింది విధంగా విమర్శించెను "హైదరాబాద్ సమస్యలో జరిగిన మార్పులు ఆశ్చర్యం కలిగిస్తున్నవి భద్రతామండలికి విషయాలు తెలియజేస్తానన్న భారతప్రతినిధి ఇంతవరకూ ఆపనిని చేయలేదు. భద్రతామండలి ప్రస్తుతం దానిని తన కార్యక్రమంనుండి తొలగించలేదు భారతసేనాని చేసిన ప్రకటనను భారతీ ప్రతినిధి ఉదహరించెను. నాకు చూస్తే హైదరాబాదుపై భారతసేనలదాడి అబిసీనియాపై ఇటలీసేనల దాడివలెనే ఉన్నది హైదరాబాద్‌లో ప్రజాభిప్రాయం అని ఇండియా అంటుందేకాని అక్కడి అల్పసంఖ్యాకుల విషయమే ఎత్తటంలేదు అయినప్పటికీ దక్షిణాఫ్రికాలో అల్పసంఖ్యాకులయిన భారతీయుల విషయం తెగ వింటున్నాము హైదరాబాద్ ఫిర్యాదును మండలి కార్యక్రమం నుండి తొలగించకూడదు."

ఈ ప్రతిపాదనను కొలంబియా, సిరియాలు సమర్థించినవి. సిరియా ప్రతినిధి హైదరాబాదుకు భద్రతామండలి ఒక విచారణ సంఘమును పంపవలెననికూడా సూచించెను.

కెనడా సద్భావం

కెనడా ప్రతినిధి మెక్‌నాటన్ ఈకింది విధంగా మాట్లాడెను "హైదరాబాద్ పరిస్థితులు అభివృద్ధి చెందినవనీ, ఉభయులకు సమాధానం కుదిరే అవకాశాలు ఎక్కువయినవనీ కనిపిస్తున్నది. ఫిర్యాదును కార్యక్రమంలో ఉంచవలెనా తొలగించవలెనా అన్నవిషయాన్ని మండలి ఇప్పుడు ఆలోచించనక్కరలేదు భారత ప్రతినిధి ప్రసంగం ఎంతో సంతృప్తికరంగా ఉన్నది"

సిరియా ప్రతిపాదన విషయమై ఇప్పుడు చర్చించ నవసరంలేదని కాడోగన్ సూచించగా అందరు అంగీకరించిరి. వివరములన్నీ తెలియగానే తాను తిరిగీ సమావేశము కేర్పరచెదనని అతడు చెప్పిన మీదట చర్చ కొన్నిదినములవరకూ వాయిదాపడెను

పర్వత శిఖరాగ్రముల సుఖానుభవము

అల్విన్సు స్నో మీ శరీర వికాసమును చల్లగాను, పరిక్రాంతగాను, నున్నగాను వుంచి, ఎండ, వేడిమి, దుమ్ము, శీతోష్ణ పరిస్థితుల నుండి కాపాడును

ఉత్తమ శ్రేణికి చెందిన విచ్ హాజెల్ (Witch Hazel) ఇంచుమ శరీర చర్మమునకు బలము కలిగించు ద్రవ్యములతో శాస్త్రీయముగా పమ్మేళన పరుపబడి, అల్విన్సు స్నో మొటిమలు, చెమట పొడుకులు, చిన్న చర్మపరుపులు మున్నగువాటికి బాగా గుణమిచ్చును

Alwyn SNOW ప్రతిదోటను దొరకును.

A 144

అల్విన్సు లిమిటెడ్, పో. బా. 3579, బొంబాయి 4.

THE PICK OF THE SOURCE
Stanes
స్టేన్సువారు 35 సం॥లకు పైగా నాణ్యమైన తేయాకులను తయారుజేయుచున్నారు.



రుచి, పరిమళములలో అమిత ఖ్యాతిని గాంచిన స్టేన్సువారి ఆరెంజి పెకోయున్ను. ప్రత్యేకముగా వారిచే తయారుజేయబడిన ఇంకొక రకపు తేయాకునున్ను గోప నవకాశమును స్టేన్సువారు మీ కొసంగుచున్నారు ఆరెంజి పెకో 1, ½ ¼ పౌనుం ప్యాకెట్లలోనున్ను. 5 పౌనుం పెట్టెలలోనున్ను దొరకును ప్రత్యేకముగా తయారుజేయబడిన రెండవరకపు తేయాకు 1 పౌను ప్యాకెట్లలో దొరకును

యునైటెడ్ కాఫీ సప్లయి కంపెనీ, లిమిటెడ్.
(మేనేజింగ్ ఏజెంట్లు టి. స్టేన్సు అండ్ కో, లిమిటెడ్, కోయంబత్తూరు)

నేషనల్ ఇండియన్
లైఫ్ ఇన్సురెన్స్ కంపెనీ, లిమిటెడ్
మేనేజింగ్ డైరెక్టర్ లాలా రాజేంద్రనాథ్ ముఖర్జీ కె.సి.ఐ.ఇ., కె.సి.ఎస్.ఐ., కె.సి.ఐ.ఇ., పారిపల్ల స్థాపించింది
ప్రొడక్షన్ లేక ఎజెన్సీ కావలెను. యీ దిగువ అడ్రస్సుకు వ్రాయుడు
మేనేజరు,
నం 9 లాల్‌బజారు, మర్కంటైల్ బిల్డింగ్స్, కలకత్తా
NATIONAL INDIAN LIFE INSURANCE CO. LTD.
స్థాపన 1906

బెజవాడ ఆఫీసు బిసెంటురోడు. బెజవాడ మద్రాసుఆఫీసు 334 తంబుచెట్టివీధి.జి.టి.మద్రాసు
ట్యూటికోరిన్ ఆఫీసు 233 గ్రేట్‌కాటన్‌రోడు. ట్యూటికోరిన్
హైదరాబాద్ ఆఫీసు 1101 సుల్తాన్‌బజార్ హైదరాబాద్ (దక్కన్)
మదుర ఆఫీసు పెద్దుమువర్ స్ట్రీట్. మదుర

విజయదశమి ప్రత్యేక ఆఫరు
రు. 10,000 లు గెలవండి
గెలుపు సులభము. పోటీ నెం C
అంతా సరైన జవాబుకు 1-వ బహుమతి ... రు. 7,000
మొదటి 3 అంకెలు సరిపోయిన జవాబుకు 2-వ బహుమతి రు. 3,000
ముగింపు తేది 1—10—48 ప్రవేశరుసుము సింగిల్ కూపన్ రు 0-4-0 ఫలితముల తేది 12—10—48
5 కూపనులకు రు. 1-0-0
దీనిలో 5 గదులున్నవి. 3 నుండి 7 వరకు అంకెలు వాడి మొత్తం 25 సంఖ్యలు వచ్చునట్లు చేయ

గంటల పంచాంగం

సర్వధారి సం॥ భాద్ర॥ బ॥ చవితి
1948 సం॥ సెప్టెం 22 బుధవారం
బు॥ చవితి రా 10 22 భర రా 2-88 వర్జ్యం
ప 11-9 ల 12-52 కు.
బ॥ పంచమి సెప్టెం॥ 23 గురువారం
సు॥ పంచమి రా 11-10 కృ రా 3-58
వర్జ్యం ప 3-18 ల 4-59 కు.

ఆంధ్రపత్రిక
సర్వధారి సం॥ భాద్ర॥ బ॥ చవితి
బుధవారం

శాంతిఏర్పడువరకు ఆగవలేను

హైదరాబాదు భవిష్యత్తును గురించి గత నాలుగు రోజులలో అనేక సూచనలు చేయబడినవి. కొందరు నైజాంను అధికారము నుండి తొలగించవలెననిరి. మరి కొందరు సంస్థానమును వివిధ భాషా ప్రాంతములుగ విభజించి భారత సమితిలోని ఆయా భాషాప్రాంతములతో చేర్చివేయవలెనని కోరుచుండిరి. తీవ్రమైన విప్లవాత్మకమైన మార్పుల నూహింపజాలని వారు నైజాం అధ్వర్యమునకే సంస్థానమును మూడు భాషారాష్ట్రములుగ విభజించి ఒక విధముగ స్వాధీనపరచవలసిన దని సూచించుచుండిరి. ఇందు ఏ సూచన ఆచరణ యోగ్యము అను విషయమున భేదాభిప్రాయములు, భిన్నాభిప్రాయములు ఉండవచ్చును. కాని అన్ని సూచనలు ఆచరణ సాధ్యములేనని అంగీకరింపక తప్పదు.

ఈ సూచనలను చేయువారందరు ప్రస్తుతావసరమునే గాక, అసలు ప్రధానసూత్రమును కూడ విస్మరించుచున్నారని చెప్పవలసియున్నది. హైదరాబాదు భవిష్యత్తును నిర్ధారణచేయవలసినవారు సంస్థానప్రజలేనని భారతప్రభుత్వము ఆదినుండియు స్పష్టము చేయుచున్నది. సంస్థానమున శాంతిభద్రతల నెలకొల్పుటకు పోలీసు చర్యలు తీసుకొనుసందర్భమున కూడ ప్రధానామాత్యుడు పండిట్ నెహ్రూ, భారతసేనాని రాజేంద్రసింగ్‌జీ కూడ "సంస్థానమున సంపూర్ణమైన శాంతిని ఏర్పరచిన అనంతరము తమ సంస్థాన భవిష్యత్తును నిర్ణయించుకొనుటకు సంస్థానప్రజలకు సంపూర్ణమైన స్వాతంత్ర్యము పూర్తియవకాశము ఇవ్వబడును." అని స్పష్టము చేసియుండిరి. అట్టి పరిస్థితులలో సంస్థాన భవిష్యత్రాజ్యాంగమును గురించిగాని, నైజాం భవిష్యత్తును గురించిగాని కేంద్రప్రభుత్వము నకు సూచనలు చేయుట నిరర్థకమనియే చెప్పవలసియున్నది. సర్దార్ వల్లభాయ్ పటేల్ హెచ్చరించినట్లు తక్షణము జరుగవలసినది సంస్థానమున శాంతిస్థాపన. సంస్థాన భవిష్యత్తును గురించిన ఊహాగానము ఈ కార్యసాధనకు కొన్ని ప్రతిబంధకములను కల్పింపవచ్చును. భారత ప్రభుత్వ పోలీసు చర్యవలన ప్రచ్ఛన్నముగ పనిచేయ నారంభించిన ప్రతీపశక్తుల విజృంభణమును ప్రోత్సహించినట్లె యగును. ఇంతవరకు రాజకీయముగ నున్న సమస్య ఇట్టి సూచనల ప్రచారమువలన మరివిషయకము కావచ్చును. కనుక ప్రస్తుతమునకు, సంస్థానము నేరదలి అన్ని ప్రాంతములందును శాంతి ఏర్పడువరకు ఇట్టి సూచనలను చేయకుండుట మంచిది

అట్లని నైజాంను న్యాయ, ధర్మ సూత్రములకు విరుద్ధముగ కనిపరించవలెననిగాని, ఆయన చల్లాయించిన నిరంకుశాధికారములను స్థిరపరచవలెనని గాని కాదు. అందుకు ఎవరు ఎన్ని ప్రయత్నములు చేసినను ఫలింపవు. సర్ రెజినాల్డు కూప్లాండ్ స్పష్టము చేసినట్లు, ప్రపంచమునందు ఏ ప్రాంతమునను రాచరికము నిరంకుశాధికారములను పట్టుకొనిగాని, పరాయిదేశముల సైనిక సహాయముతోగాని నిలబడలేకుండెను. ప్రజాస్వామిక సూత్రముల పరిరక్షించి, ప్రజల అధికారమును గుర్తించుటవలననే నిలువగలిగెను. భారతదేశమున ఇందుకు విరుద్ధముగ జరుగదని హైదరాబాదు సంఘటన స్పష్టము చేసినది. మొన్నటివరకు స్వీయ ప్రయోజనముల సాధనకు నైజాం పక్షమున నుండిన కమ్యూనిస్టులు సైతము నేడు నైజాం పదచ్యుతిని కోరుచుండిరి.

హైదరాబాదులో శాంతి ఏర్పడిన అనంతరము బాధ్యతాయుత ప్రభుత్వ మేర్పడగలదు. భవిష్యద్రాజ్యాంగమును నిర్ణయించుటకు రాజ్యాంగపరిషత్తు ఏర్పడును. అంతవరకు ఈ వివాదములను విరమించుట ఉచితము. సంస్థానము నందలి ఆంధ్ర, కర్నాటక, మహారాష్ట్రులు తమ ఇరుగుపొరుగు రాష్ట్రములతో చేరుటకు ఉత్సహింపవచ్చును. విశాలాంధ్ర, ఐక్య కర్నాటక, సమగ్ర మహారాష్ట్ర స్థాపనమే వీరి లక్ష్యముగ నుండెను. ప్రస్తుతము, ఇతరకారణములవలన ఇది జరుగకపోయినను సహజమైన ఈ పరిణామము అనివార్యమని అంగీకరింపక తప్పదు. వాస్తవమునకు బ్రిటిషుపరిపాలనలో ఇట్టి అరాచకము ప్రబలియుండిన ముందు సంస్థానాధీశ్వరునితో లెగించి అనంతరము శాంతిస్థాపన ప్రయత్నములు జరిగియుండెడివి. ఆఖరు క్షణములో నైజాం తనవైఖరిని మార్చుకొనకుండిన సంస్థాన విచ్ఛిత్తి తప్పనిసరి అయ్యెడిది. బ్రిటిషురాజ్యాధికారముతోబాటు వారి "విశ్వాసపాత్రుని" అధికారము కూడ అంతరించియుండెడిది. ఇకముందు కూడ నైజాం ప్రస్తుతపు ధోరణితో వ్యవహరించిన అన్ని సమస్యలు అందరికి తృప్తికరముగ నుండునట్లు పరిష్కారము కాగలవు.

ఓటర్ల పట్టీల తయారు

మదరాసు, సెప్టెంబరు 21

నూత్న రాజ్యాంగం ప్రకారం జరుగనున్న ఎన్నికలకు ఓటర్ల పట్టీల తయారునగూర్చి వచ్చిన విమర్శలకు సమాధానముగ మద్రాసు ప్రభుత్వము వారొక ప్రకటనచేస్తూ అవి వారి దృష్టినుంచి తప్పిపోలేదని ప్రకటించిరి. వాస్తవస్థలమును పదలినవారు, పట్టీలు తయారుచేయువారుగూడా అక్టోబరు 18 వ తేదీలోపల వ్రాతపూర్వక దరఖాస్తులు పెట్టుకోవలెనని ఇదివరకే తెలుపబడెను.

గ్రామాలు, మైనరు పంచాయితీలు అయితే అచ్చటనుండు గ్రామస్థులు అక్టోబరు 8, 9 తేదీలలో గ్రామాలలో లేకపోతే మనపబుగారికి, మేజరు పంచాయితీ అయితే ఎన్నికల్ రిజిస్ట్రేషన్ ఆఫీసరుకు మున్సిపాలిటీ అయితే కమిషనరుకు అక్టోబరు 23 వ తేదీ ఉదయం 11 మొదలు సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు పెట్టుకొనవచ్చును అదనపు ఓటర్ల తయారును గూర్చి అక్టోబరు రెండోవారంలో మరో ప్రకటన రాగలదు. అదనపు పట్టీతో నిమిత్తంలేకుండానే అంతా సహకారం చెయ్యవలెననియు, సూచనలు, విమర్శలు, చెయ్యదలచినవారు ఎలెక్షను కమిషనరు ఫోర్ట్ సెంట్‌జార్జి మద్రాసుకు వ్రాసుకొనవచ్చునని ప్రకటన తెలుపుచున్నది.

రాష్ట్రంలో బట్టల అమ్మకం ఏర్పాట్లు

చెన్నపట్నం, సెప్టెంబరు 21 — వస్త్రవ్యాపార కంట్రోలు ఆర్డరు ప్రకారం ఆంధ్రరాష్ట్రంలో బట్టల వ్యాపారస్తులు మొత్తం 540 మంది చిల్లరవ్యాపారస్తులు 10620 మందికి మాత్రం ఉండుట లక్షమంది జనసంఖ్యకు 1 బట్టల వ్యాపారస్తుడు, 5 వేల మందికి ఒక చిల్లర వ్యాపారస్తుడు చొప్పున నిర్ణయించి, యిదివరకు కన్న తగ్గించబడిరని, ఎక్కువ మంది వ్యాపారస్తులున్నచో రాబడిలేక అవస్థ పడుదురని ఎక్సైజుయిలు కమిషనరు గారు తెలిపిరి.

మదరాసు ప్రభుత్వ విమానం

మదరాసు ప్రధాని, ఆహారశాఖ మంత్రి రాజమన్నారు, మైసూరు ప్రధాని కె. సి. రెడ్డిగార్లు సోమవారం సాయంకాలం మైసూరు విమానం డకోటాలో, వచ్చిరి. వారు వచ్చిన ప్రభుత్వ విమానం "హనుమాన్" భరత పూరులో పెట్రోలు లేక బలవంతాన దిగవలసి వచ్చినదని, అట్టే చేడిపోలేదని తెలియుచున్నది.

జెండా దినోత్సవం

మాజీ సైనికులకు, వారి కుటుంబాలకు సహాయం నిమిత్తం అక్టోబరు 1 వ తేదీ జెండా విక్రయోత్సవ దినముగా పరిగణించవలెనని, అందరూ తోడ్పడవలెనని మద్రాసు గవర్నరు గారు ప్రకటించుచున్నారు.

గోబిచెట్టి పాలెం

కొయంబత్తూరు జిల్లా గోబిచెట్టి పాలెమునకు ముస్సాజీని మంత్రి చేస్తూ ప్రభుత్వమువారు ఉత్తర్వులు చేసిరి.

జనగామపల్లె సంస్థానం

జనగామపల్లె, పుదుక్కోట సంస్థానములకు పేరుశెనగపిట్టు రవాణా కంట్రోలు ఆర్డరు, ఎరువుల వ్యాపార లైసెన్సు ఆర్డరు అమలుచేయుచూ మద్రాసు ప్రభుత్వము ఉత్తర్వు జేసిరి సెప్టెంబరు, అక్టోబరు మాసములలో పిట్టు ఎనుమతికి దరఖాస్తు పెట్టుకోవచ్చునని యు 29 ఏప్రిల్ అనంతరము అన్నదానికి బదులుగ 21 సెప్టెంబరు 48 దాని అనంతరము అని మాటల మార్పు కొనవలెననియు సూచించిరి.

చెన్నపురి ఆంధ్రమహాసభ

చెన్నపురి ఆంధ్రమహాసభ విక్టోరియా పబ్లిక్ హాలులో 22 వ తేదీ 6 గంటలకు శ్రీ కట్టూరి వీరభద్రశాస్త్రిగారు ఆశ్రయ మర్దనముగా భాగవత పురాణ కాలక్షేపము జరిపెదరు.

ఎలక్ట్రికలు ఇంజనీరు

రా. సా., పి. ఎం. చంగప్పగారు మదరాసు ఎలక్ట్రికలు ఛీఫ్ కంస్ట్రక్షను ఇంజనీరుగ నియమింపబడిరి. వారిస్థానే ఎల్. ఏకాంబరంగారు సూపరింటెండింగు ఇంజనీరుగ నియమింపబడిరి

రాష్ట్రకాంగ్రెస్ సేవాదళ ఉద్యోగుల శిక్షణ శిబిరం

చిలకలూరిపేట, సెప్టెంబరు 18. ఇచ్చట ఈ నెల 14-వ ప్రారంభమయిన రాష్ట్రకాంగ్రెసు సేవాదళ ఉద్యోగుల ద్వితీయ శిక్షణ కేంద్రమునకు దరఖాస్తు చేసిన కొందరు అభ్యర్థులు కొందరు ఇంకను రావలసియున్నదనీ, వారను శిక్షణ పొందనత్సహింపున్న వారన్నూ యీ నెల 25వ తేదీనాటికి శిక్షణ కేంద్రమునకు వచ్చి చేరవలెనని, శిబిర నిర్వాహకులు తెలుపుచున్నారు.

26వ తేది నుండి పారము దినముల రంగాగారు రాజకీయ శిక్షణను యిచ్చెదరని, చేరదలచిన కాంగ్రెసు సేవకులు వెంటనే తమ దరఖాస్తులను సేవాదళ శిక్షణ శిబిరము, చిలకలూరిపేట, గుంటూరుజిల్లా చిరునామాకు అందజేయవలెనని కూడ, వారు తెలుపుచున్నారు.

నైజాం కాందిశీకులకు సహాయం

చీరాల, సెప్టెంబరు 19. నిజాం కాందిశీకులకు సహాయార్థం చీరాలను ఎన్నవలెనని స్థానిక డిప్యూటీ తాసిల్దారుగారు చేసిన విజ్ఞప్తి ననుసరించి స్థానిక సినిమా హాలుల యజమానులు సుమారు రూ 200/- లు విరాళమిచ్చిరి.

కార్పొరేషను ఎన్నిక

చెన్నపట్నం సెప్టెంబర్ 21. కార్పొరేషను ఎన్నికల సందర్భమున 23వ డివిజను నేపియరుపార్కు నియోజక వర్గమునకు స్వామినేనిని పత్రేయు దాఖలు చేసిన శ్రీయం. సుందర వరదన్‌గారు నేడు తన అభ్యర్థిత్వమును ఉపసంహరించు కొనినిదీనివల్ల శ్రీ పి. కే. వినాయక మొదలియారు అను నతనికి పోటీ తప్పెను. ఇప్పటి వరకు 9 స్థానాలకు పోటీ లేదు.

కలకత్తా బ్యాంకుల యిబ్బందులు

రిజర్వుబ్యాంకు ప్రతినిధి ఆగమనము

కలకత్తా, సెప్టెంబరు 20 కలకత్తాలో కొన్ని బ్యాంకులకు కలిగిన కష్టపరిస్థితులను కనిపెట్టుటకును, ఇట్టి బ్యాంకులకు తగిన సహాయమంత్రయు చేయుటకును భారత రిజర్వుబ్యాంకు డెప్యూటీ గవర్నరు ఎమ్. జి. పెంత్రగారు నేటి మధ్యాహ్నము విమానములో కలకత్తావచ్చిరి.

నేటి మధ్యాహ్నము సేఠాలీ సుభాస్ రోడ్డులోని ఒక బ్యాంకు యెదుట రెండు ముఠాలవారు కొట్లాడుకొనుటవల్ల కొంత మందికి స్వల్పగాయములు తగిలెను. బ్యాంకు దివాలాస్థితిలో నున్నదని ఒక ముఠావారు చేసిన ప్రచారోపణలు మరియొక ముఠాకు కోపము కలిగించెనని, ఉభయ పక్షములకు కొట్లాట జరిగెనని, తెలియుచున్నది. పోలీసులువచ్చి శాంతి నెలకొల్పిరి.

డా॥ బి. సి. రాయ్ హెచ్చరిక

ప. బెంగాలు ప్రధాని కలకత్తా బ్యాంకుల కష్టపరిస్థితి విషయమై ప్రస్తావించుచు ప్రజలు ఓర్పువహించవలెనని, ఈ క్లిష్ట సమయమున ధైర్యభ్రాంతులు కారాదని ప్రజలను హెచ్చరించెను. ప్రస్తుత పరిస్థితులలో వదంతులు వ్యాపింపజేయువారు, ఇట్టి వదంతులు వ్యాపించుటకు సహాయము చేయువారు దేశమునకు మితిలేని అపకారము చేసినవారగుదురని ప్రధాని పత్రికా ప్రతినిధులతో చెప్పెను. 'కొన్ని కలకత్తా బ్యాంకులు యిబ్బందులలో పడిపోయినవి. ఇట్టి స్థితి యేర్పడునని ప. బెంగాలు ఆర్థికశాఖవారు ముందే ఊహించిరి. వారి సలహాపై ప బెంగాలు ప్రభుత్వమువారు పరిస్థితులను చక్కజేయుటకు తగినచర్యలు గైకొనవలెనని ఇండియా ప్రభుత్వమువారిని, రిజర్వుబ్యాంకువారిని కోరిరి. బ్యాంకులకు సహాయము చేయు విషయమై కొన్ని పథకములు జరిగెను. కాని రిజర్వుబ్యాంకు ఆర్థనందలి కొన్ని షరతులు యిట్టి సహాయము చేయుటకు ప్రతిబంధకములుగా నుండెను. ఇండియా ప్రభుత్వమువారు జారీచేసిన బ్యాంకింగ్ కంట్రోలు ఆర్డినెన్సువల్ల స్థితిగతులు చక్కబడునని ఆశించుచున్నాను' అని రాయ్‌గారు చెప్పిరి. (ఆ. ప్రె.)

బర్మానుండి బ్రిటనుకు వచ్చిన బియ్యం

వెనుకకు పంపబడునని బ్రిటిష్ మంత్రి ప్రకటన

లండను, సెప్టెంబరు 20 బర్మానుండి ఇంగ్లండుకు వచ్చిన 5,23,00,000 పౌండ్ల బరువుగల బియ్యమును తిరిగి జపానియాకు పంపివేయవలసివచ్చునని బ్రిటిషు ఆహార మంత్రి జాన్ స్ట్రాచీ నేడు హౌస్ ఆఫ్ కామన్సులో చెప్పెను. బర్మా కల్లోల పీడితమగుటచే బియ్యపు ఎనుమతులు చేరని ఇతర ఆసియా రాజ్యాలకు ఈ బియ్యం పంపబడునని, బ్రిటనుకు వేరే మార్గాలద్వారా బియ్యం సాధింపబడుననికూడ ఆతడన్నాడు.

ఇంకా అక్కడక్కడ రజాకార్ ప్రతిఘటనలు

పూనా, సెప్టెంబరు 21. హైదరాబాదు సంస్థానంలో కొన్ని కొన్ని చోట్ల రజాకార్లు ఇంకా సంఘర్షించుచున్నారని, దక్షిణభారత సైనికకార్యాలయం నేటి ఉదయం ప్రకటించినది.

హోమ్నాబాదు-గుల్బర్గా రోడ్డుపై సెప్టెంబరు 18, 19 తేదీ రాత్రులలో రజాకార్ మురాలు కనిపించగా మన సేనలు 8 మందినిచంపి, మిగతావారిని తరిమివేసినవనీ, గుల్బర్గాజిల్లా చించోలీ గ్రామంవద్దకూడ సెప్టెంబర్ 19 తేదీన రజాకార్లు తలపడగా మనవారు ముగ్గురిని చంపి, 8 మందిని పట్టుకున్నారనీ ప్రకటన తెల్పుచున్నది.

నల్గొండజిల్లాలో మనసేనలు రజాకార్లను అణచివేయుచు 408 వివిధములైన ఆయుధములను పట్టుకున్నారనీ, వీనిలో 303 రైఫిళ్లు 58 కూడా ఉన్నవనీ, ప్రకటనలో ఉన్నది.

రజాకార్ ఆక్రమణాత్యాలలో ఆ మిగిలి ఉన్న కొద్దినూకూడా అణచివేయుటకు మనసేనలు సంస్థానంలోని వివిధజిల్లాలలో నుంచుకు విస్తరించుచున్నవి.

సలాం మున్నగువారి విడుదల

మదరాసు, సెప్టెంబర్ 21 — హైదరాబాదు పరిస్థితులనుసరించి నిర్బంధించబడిన శాసనసభ్యులను అద్దులు సలాంగారిని, సహా సుమారు 80 మంది యితర ముస్లిములను విడుదల చేయమని మదరాసు ప్రధాని దిల్లినుండి మరలి వచ్చినాక, ఉత్తర్వు చేయబడెను.

కాశీంరజ్వీ

సంస్థానంనుండి బయటికి పంపినామని. దిల్లీ లాల్‌కిల్లాకు వెళ్లాలని ఉబలాట పడినాడు కాబట్టి అక్కడికి పంపటమగునని మిలిటరీ గవర్నరు మేజరు చౌదరీ చెప్పెను

త్వరలో సంస్థాన కాంగ్రెస్ సమావేశము

(1-వ పేజి తరువాయి)

దారిలో అనేకమంది కూలీలు యీ దోపిడీ సొత్తు మూటలుకట్టుకొని నెత్తిపై పెట్టుకొని పోవుచుండుట కనిపించినది. కమ్యూనిస్టునాయకుల మాటమీద తాము దోపిడీలు జరిపినట్లు వారిలో ఒకడు వాంగ్మూలమిచ్చెను.

పరిపాలనా విధానంలో రానున్న మార్పులు

నిజాం సంస్థాన పరిపాలనా విధానం పూర్తిగా మార్పు చెందుతుందని తెలియుచున్నది ఇకమీదట రాజభాషగా ఉర్దూ వుండదని, పరిపాలన యావత్తు ప్రాంతీయ భాషలలో జరుగునని కూడా తెలియుచున్నది

నల్లగొండ జిల్లాకలెక్టరుగా నియమితుడైన ఎం జోగప్ప, పోలీసు సూపరింటెండెంటుగా నియమితుడైన పి. ధనరాజులు నాయుడుగార్లు సూర్యాపేట చేరిరి. కలెక్టరుగారితో 4 రు డిప్యూటీ కలెక్టరులు, 8 మంది తాసిల్దారులుకూడా వచ్చిరి. సూపరింటెండెంటుగారితో 20 మంది పోలీసులు వచ్చిరి. వీరు నల్లగొండవెళ్లి జిల్లా పరిపాలనను చేతికొనెదరు.

సంస్థాన కాంగ్రెస్ వలంటీర్లు సరిహద్దులనుండి సంస్థానములోనికి వచ్చి, మూలు స్థితిగతులు కలిగించుటకు నియమితులైన ఉద్యోగులకు తోడ్పడుచున్నారు. సంస్థాన కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి రామానందతీర్థగారు నెలనుండి విడుదలైన తర్వాత మున్షీగారితో 'దక్కన్ భవనం'లో నివసించుచున్నారు. మాడపాటి రామచంద్రరావు, బొమ్మకంటి సత్యనారాయణగార్లు నిన్న సాయంత్రమే విజయవాడనుండి హైదరాబాద్ చేరినారు.

సంస్థాన కాంగ్రెస్ కార్యాచరణ సంఘం బహుశా 24 వ తేదీన యిచ్చట సమావేశమగును. ఆ సంఘసభ్యులు చాలమంది సంస్థానం వెలుపలనే వుండుటవల్ల వారందరును విజయవాడనుండి కారులలో యిచ్చటకు రావలసివున్నది. వారిని తీసుకువచ్చుటకుగాను బొమ్మకంటి సత్యనారాయణగారు నేడు విజయవాడ వెళ్లిరి. స్వామిజీ త్వరలో ఢిల్లీ వెళ్ళెదరని కూడ తెలియుచున్నది

నిజాం మంత్రుల ముందు జాగ్రత్త

నిజాంప్రధాని మీర్ లాయక్‌అలీ, విదేశాంగమంత్రి మొయిన్ నవాజ్ జంగ్ ఈనెల మొదటివారములోనే తమ భార్యాబిడ్డలను కరాచీ పంపివేసినట్లు తెలిసినది. తాము కట్టిన కోట మేడ కూలిపోతున్నదని తెలిసే వీరిట్లు చేసి వుండెదరు. అయితే సెప్టెంబరు 4 న ఇద్దరు హిందువులు, శంకరరావ్ పులేస్కర్, గోవిందరావు చుదావ్‌కర్, ఈ విషయం గ్రహించలేక మంత్రిపదవులను స్వీకరించిరి. ఇప్పుడు లాయక్‌అలీ మంత్రివర్గంలోని వారందరి తోపాటు ఈ ఇరువురు కూడ వారివారి ఇళ్లలో నిర్బంధించి ఉంచబడిరి.

రజ్వీ కథ

నిజాం సంస్థానం ప్రస్తుత స్థితికి వచ్చుటకు ముఖ్య కారకుడుగా పరిగణింపబడుచున్న కయ్యూమ్ కాశిం రజ్వీని నిజాం సైనికాధికారులు నిన్న ఇత్తెహాదుల్ ముస్లిమీన్ ప్రధాన కార్యాలయమైన దారుస్సలాంలో అరెస్టు చేసిరి. అతనిని వారు భారత సైనికాధికారులకు అప్పగించినట్లు నేడు తెలిసినది. రజ్వీ అసలు సంయుక్త రాష్ట్రాల వాస్తవ్యుడు. 30 ఏళ్ళ క్రితము సంస్థానమునకు వచ్చి, ఉస్మానాబాదు సమీపంలో లాటరులో వకీలువృత్తిలోనుండెను ఉర్దూ అధికారిగా మాట్లాడినల శక్తిగల్గినవాడు సాహసుడు బహాదూర్ యార్‌జంగ్ స్థాపించిన ముస్లిమీన్ ద్వారా రాజకీయాలలో ప్రవేశించెను. ముస్లిం పెట్టుబడిదారులు, ధనవంతులు, మధ్య తరగతివారు అతనికి అండగా నిల్చిరి. సంస్థానములో ఉన్నత పదవులు, ప్రభుత్వములో ముఖ్యస్థానంలోనున్నవారు అయిన గిల్ గ్రామీణ కుటుంబీకులకు అతనే విధానములు, కార్యక్రమములు నచ్చలేదు వారెప్పుడు అతనికి వ్యతిరేకులుగనే ఉండిరి. 1946 డిసెంబరులో రజ్వీ ముస్లిమీన్ అధ్యక్షుడయ్యెను అప్పటినుండి అతడు రజాకార్ దళం ఏర్పాటుచేసి అధికారం హస్తగతం చేసుకొనుటకు ఉపక్రమించెను. అతడు ఈ స్థితికి వచ్చుటలో నవాబు ప్రోత్సాహముకూడ రహస్యముగ కలదని అనెదరు.

రజ్వీ పట్టుపడుటకు ముందు గడ్డం తీసివేసి ఉండెనట. ఇప్పటికిగ కాలం గడపుటకు పోవలెనని అతడు ఉద్దేశించి ఉండవచ్చునని అనుకొన్నారు. అతనిని ఎప్పుడు హైదరాబాదునుండి బలవంతపు తీసుకొనిపోయిరి.

ఆంధ్రరాష్ట్రనిర్మాణం: రాయలసీమ ప్రజాభిప్రాయం

ప్రచారకులమహాసభతీర్మానం

విజయవాడ, సెప్టెంబరు 20 ఆంధ్రరాష్ట్ర సత్వర ఏర్పాటుకు ప్రాతికూల్యము తెల్పుచు, కొందరు రాయలసీమ ఎం ఎల్ ఏ. ల సంతకములతో నీలం సంజీవరెడ్డిగారు, రాయలసీమ మహాసభతరఫున లింగారెడ్డి, మృత్యుంజయశాస్త్రిగార్లు భాషారాష్ట్ర విచారణ సంఘమునకు సమర్పించిన నివేదికలు రాయలసీమ ప్రజానీకములో అత్యధికసంఖ్యాకుల అభిప్రాయమును ప్రతిబింబించుట లేదని నిన్నను సంతకర్తలలో శ్రీ కడప కోటిరెడ్డిగారి అధ్యక్షతను జరిగిన రాయలసీమ వర్కర్ల మహాసభలో ఏకగ్రీవముగ ఒక తీర్మానము చేసిరని రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి ఓబుల రెడ్డిగారు ప్రకటించిరి.

ఈ సమావేశములో రాయలసీమ అన్ని ప్రాంతములకు చెందిన 200 మంది వర్కర్లు పాల్గొనిరని వారి ప్రకటనలో కలదు.

రాయలసీమ మహాసభ అనునది, కేంద్రము నిర్ణయం, ప్రకారం కర్నాటక ప్రాంతముగ ఒప్పుకొన్న బళ్లారి వాస్తవ్యులైన కొద్దిమంది వ్యక్తులకు చెందిన సంస్థ అని, కనుక దానికి చెందిన లింగారెడ్డి, మృత్యుంజయశాస్త్రి గార్లను రాయలసీమ ప్రతినిధులుగ యెంచరాదని, పోతే సంజీవరెడ్డి ప్రభృతులు మొదటినుండీ ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకు సుముఖులేనని, చెన్నరాష్ట్ర శాసనసభలు రెండింటిలో ఆంధ్రరాష్ట్ర సత్వర నిర్మాణమును కోరుచు ఇటీవల చేయబడిన తీర్మానమును వీరు ప్రతిఘటించలేదని, రాయలసీమలోని 4 జిల్లాల కాంగ్రెస్ కమిటీలు ఆంధ్రరాష్ట్ర నిర్మాణమును బలపర్చుచు అసందిగ్ధముగ తీర్మానించినవని, అట్టియెడ యిప్పుడు వీరు ఆంధ్రరాష్ట్రమునకు ప్రాతికూల్యము వెల్లడించుట రాయలసీమ యోగక్షేమములు విచారించి కాక, అన్యకారణములవల్లనేనని స్పష్టమగుచున్నదని ఆ తీర్మానములో గలదు.

పోతే, శ్రీబాగ్ ఒడంబడికను ఎవ్వరూ కోదవలేదు కనుకను, నిజాం సంస్థానము నందు స్వరాజ్యపరిష్కారమైపోయినందునను, రాజధాని నగర నిర్ణయం రాయలసీమవారి అభీష్టానుసారమే చేయుటకు రాష్ట్ర కాంగ్రెస్ ఒప్పుకొన్నది. కనుకను, ఆంధ్రరాష్ట్ర సత్వరనిర్మాణానికి ప్రతికూలురుగ నున్నవారు ఇప్పుడైనను అది విరమించి, తెలుగు మాటలాడే ప్రజానీకమంతటి యోగక్షేమ శ్రేయోభివృద్ధిని దృష్టినిడుకొని మిగతా అందరితోబాటు ఏకవాక్యతగా ఆంధ్రరాష్ట్ర సత్వర నిర్మాణమును కోరవలెనని కూడ ఆ తీర్మానములో కోరడమయినది. ఆంధ్రరాష్ట్ర నిర్మాణము యెడల వల్లడి అయిన ప్రాతికూల్యమును నిజమైదిగ భావించవద్దని, రాష్ట్రనిర్మాణము ఏమాత్రము ఆలస్యమయినను రాయలసీమ ప్రజలలో తీవ్ర అసంతృప్తి కలిగించునని భాషారాష్ట్ర విచారణ సంఘమువారిని ఆ తీర్మానములో హెచ్చరించవలసినది.

రాయచూరు ఆక్రమణ

బళ్లారి, సెప్టెంబరు 21: మన సేనలు రాయచూరు పట్టణమును శనివారంనాడు ఆక్రమించినవి. ఇతఃపూర్వం ఈపట్టణంలో రజాకార్లు కోపిడీలు సాగించిరి. మనసేనలుపట్టణమును రెండుమైళ్ల మేర చుట్టుముట్టి, ప్రతిఘటనను మట్టుపెట్టుచు కాలినడకను పట్టణములో ప్రవేశించెను. సేనలతో కొత్తగా నియమితులైన కలెక్టరు శివశంకరంపిళ్లై, డి. ఎస్. పి. సుందరంపిళ్లై గార్లుకూడ అచ్చటికి వెళ్ళిరి. మూర్యాస్తమయంనుంచి మూర్యోదయంవరకు కర్ఫ్యూ అమలుజరుపబడుచున్నది. పట్టణం మామూలు స్థితికి వచ్చుచున్నదని, సంస్థాన సేనల అనేవి ఏమీలేవని తెలిసినది.

ఆహార పరిస్థితి ప్రమాదంగా ఉందని డా॥ రాజన్ ప్రకటన

తిరిగి కంట్రోల్ విధించే విషయమై ఆలోచన

చెన్నపట్నం, సెప్టెంబరు 21: ఢిల్లీలో ఆహార శాఖామంత్రులు, రాష్ట్రప్రభుత్వాల సమావేశంలో పాల్గొని నేనన్న తిరిగివచ్చిన మద్రాసు ఆహారశాఖామంత్రి డా॥ రాజన్‌గారు నేడు పత్రికావేశంలో మాట్లాడుచూ రాష్ట్రంలో ఆహారపరిస్థితి ప్రమాదకరముగా నున్నదని తెలిపిరి. ఢిల్లీ సమాలోచనలవల్ల ఆహారంపై తిరిగి కంట్రోల్ విధించేవిషయమై వారంరోజుల్లో ఒక నిర్ణయం జరుగుననికూడా డా॥ రాజన్‌గారు తెలిపిరి.

అక్టోబరు, నవంబరు మాసములు ఆహారము విషయమై బహు క్లిష్టముగా నుండునని డా॥ రాజన్‌గారు చెప్పిరి ప్రస్తుతం మద్రాసు ప్రభుత్వం అధీనంలో ఉన్న ఆహారపు నిలవలు జాదాపు ఒక మాసమునకు మాత్రమే చాలునని, పైన 3 లక్షల టన్నులైనా కేంద్రప్రభుత్వం ఇవ్వవలెనని మద్రాసు ప్రభుత్వము కేంద్రప్రభుత్వమునకు తెలియచేసినది. వీలైనంత పంపగలరని వారు వాగ్దాన మిచ్చిరి. త్వరలో తిరిగి కంట్రోల్ విధించు విషయమై త్వరలో ఒక సమావేశం జరుపబడును. ప్రజాభిప్రాయమును ప్రభుత్వం తెలుసుకొన్న తరవాత ఒక నిర్ణయం జరుగును.

రేషన్ ప్రమాణమును తగ్గించవలసిన అవసరమున్నదో లేదో కూడా త్వరలోనే నిర్ణయమగును. కంట్రోల్ రద్దు విధానమును ఇంకను కొనసాగించవలెనో లేదో నిర్ణయించవలసియున్నది.

ఢిల్లీ సమావేశములో ఆహారమును రాష్ట్రములకు యిచ్చుటలో భారత ప్రభుత్వమువకుగల కష్టములను వారి ప్రతినిధులు వివరించివారని డా॥ రాజన్‌గారు తెలిపిరి.

ముందు కంట్రోల్ విధానము గురించి చర్చించుటలో ధాన్యసేకరణను తీవ్రతరము చేయవలసిన అవసరము గూడ వచ్చును.

హైదరాబాదులో కొన్ని జిల్లాల పరిపాలన బాధ్యత కూడా ఇప్పుడు మద్రాసు ప్రభుత్వంపై పడినందు వలన ఈ విషయం కూడా చర్చించ బడునని డా॥ రాజన్‌గారు తెలిపిరి.

ఆహార సమావేశం పక్షము దినములలో జరుపబడును. ప్రజాభిప్రాయమును తెలుసుకొనుటకు అనధికార సభ్యులు కూడా చాలమంది ఆహ్వానింప బడుదురు.

బియ్యం రేషను తగ్గవచ్చు

ఆహారి ధాన్యాల దిగుమతులు ఇండియాకు తగ్గినందునను, రాష్ట్రాలకు యిదివరకిచ్చిన కోటానుగూడ యివ్వలేనని కేంద్ర ప్రభుత్వంవారు తెలిపి, తిరిగి అర్జెంటుగ కమిటింగు కంట్రోలు అన్ని రాష్ట్రాలలో అమలు జరుపుటకు నిశ్చయించిరి. ప్రొక్యూరుమెంటు ధరలు, బియ్యం విక్రయం ధరలు ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలే నిర్ణయించగలవు. అవసరమయితే రేషను ప్రమాణం తగ్గించెదరు. ఆ విషయం వివరాలు ఉద్యోగులందరు చర్చించి నిర్ణయించగలరు.

బియ్యం కాకపోతే జొన్నలో, రాగులో, గోధుమలో ఏవయినా మదరాసువకు రెండు నెలలోగా పంపాలని మదరాసు మంత్రులు మరిమరీ కోరియుండిరి.

"డా॥ పట్టాభిని తమిళులు తప్పక సమర్థిస్తారు"

కామరాజనాడార్ హామీ

మద్రాసు, సెప్టెంబరు 21, "కాంగ్రెసు అధ్యక్షస్థానానికి పోటీచేయుచున్న మన్గిలోనూ డా॥ పట్టాభిగారు ఉత్తములు. ఈ మన్గిలోనూ ఎన్నికల్లోపోటీ జరిగేటట్లయితే, తమిళులంతా డా॥పట్టాభిగారినే బలపరుస్తారు" అని తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ నాడార్ నేడు "ఆంధ్రపత్రిక ప్రతినిధితో నాట్లాడుచు అన్నారు.

కేరళలో కూడ అధికసంఖ్యాకులు డాక్టరుగారినే బలపరచనున్నట్లు తెలుస్తున్నది.

మలయాలో 3 గురు కమ్యూనిస్టునాయకుల్ ఉర

కొరియాసమస్యను ఐక్యరాజ్యసమితి చర్చించేవరకూ అమెరికన్ సేనల ఉపసంహారనిర్ణయం జరుగబోదు

అమెరికా ప్రభుత్వ స్పష్టీకరణ

వాషింగ్టన్, సెప్టెంబరు 20: కొరియా సమస్య ఐక్యరాజ్య సమితి సత్వసభ్య సమావేశములో చర్చింపబడు సంతరకరకూ, దక్షిణ కొరియానుండి అమెరికన్ సేనల ఉపసంహారం విషయమై యెట్టినిర్ణయం జరుగబోదని అమెరికా విదేశాంగశాఖ నేడు స్పష్టముగా ప్రకటించెను.

సేనల ఉపసంహారం విషయం కొరియా ఐక్యత స్వాతంత్ర్యం వీటికి సంబంధించిన సమస్యలో ఒక అంతర్భాగంమాత్రమే వని గూడా అమెరికా విదేశాంగ శాఖ తన ప్రకటనలో స్పష్టము చేసెను.

ఉత్తర కొరియానుండి తమ సేనల ఉపసంహారమును 1949 జనవరి 1 తేదీ నాటికి పూర్తిచేసెదమని సోవియట్ ప్రభుత్వం నిన్న బలంగల్పిన ప్రకటనకు సమాధానముగా అమెరికా విదేశాంగశాఖ నేడీ ప్రకటన చేసెను.

"కొరియానుండి ఆక్రమణసేనలు, వీలైనంతత్వరలో వైదొలగవలెనని, అట్లు జరిగిన కొరియా ప్రజల ప్రయోజనములకు క్షేమదాయకమని అమెరికా ప్రభుత్వాభిప్రాయం. 1947 నవంబర్ 14 తేదీ ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం ఆమోదించిన తీర్మానములో గూడా యీ అభిప్రాయమే పొందుపరుపబడెను. కొరియాలో స్వతంత్ర ప్రజాప్రభుత్వ మేర్పడిన అనంతరం సాధ్యమైనంత త్వరలో ఆక్రమణసేనలు వైదొలగవలెనని యీ తీర్మానము ఆదేశించినది. 1947 నవంబర్ 14 తేదీ తీర్మానమును అమలుపరచు యత్నంలో సోవియట్ అధికారులు సహకరించి యున్నయెడల, కొరియానుండి సేనల ఉపసంహారం యేనాడో జరిగి ఉండెడిది."

"అసలు ప్రధాన సమస్య, కొరియా ఐక్యతస్వాతంత్ర్యము అని ఐక్యరాజ్యసమితి గుర్తించినది. కనుక యీ సమస్య లేపు ప్యారిస్‌లో జరుగనున్న సమితి సమావేశములో చర్చకు రాగలదు

ఐక్యరాజ్యసమితి నియమించిన కొరియా ఉపసంఘము సహకరించ నిరాకరించిన సోవియట్ ప్రభుత్వం యావత్తు కొరియా ప్రజానీకం క్షేమంకొరకు పనిచేయునట్లు చెప్పుకోలేదని, అమెరికా ప్రభుత్వం అభిప్రాయపడుచున్నది" అని అమెరికా విదేశాంగశాఖ ప్రకటించినది

కొరియా ప్రజల క్షేమము నాకాంక్షించి, సోవియట్ ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించదలచియున్నట్లయితే, సైన్యముల ఉపసంహరణతోపాటు, ఉత్తర కొరియాలో ప్రత్యేక స్వతంత్ర ప్రభుత్వము నేర్పాటుచేయవలెనని ప్రయత్నమును గూడా విరమించుకొని ఐక్యరాజ్యసమితి, యావత్తు కొరియాకు సమైక్య సర్వస్వతంత్ర ప్రజాస్వామ్యప్రభుత్వ నిర్మాణమునకు చేయు ప్రయత్నములో సహకరించ లేనని అమెరికన్ ప్రభుత్వవర్గమునకు చెందిన ఒకరు అనిరి.

ఉత్తర కొరియానుండి సేనల ఉపసంహారం విషయమై నిన్న సోవియట్ ప్రభుత్వం చేసిన ప్రకటనను చైనాప్రభుత్వం పరిశీలించుచున్నదని, ప్రస్తుతం యే వ్యాఖ్య చేయలేదని, చైనాప్రభుత్వోద్యోగి ఒకడు నెనె.

యుటిన్‌టట్ హత్యాకారకుల అరెస్టు

రంగూను, సెప్టెంబర్ 20 బర్మా మాజీ విదేశాంగ మంత్రి యుటిన్‌టట్ హత్యకారణంగా, 7గురు నేడు అరెస్టు చేయబడిరి. యుటిన్‌టట్ నేబాంబుగాయముల ఫలితంగా నిన్న మరణించెను

పశ్చిమ బర్మాలోని అరకాన్ రంగంలో 100మంది విప్లవకారులు ప్రభుత్వ సేవలకే నిహతులైరి. ఇరాటీ డెల్టాలోని, బాసేల్ పట్టణమును ప్రభుత్వ సేనలు తిరిగి పట్టుకొనగా ఇక్కడి 60 మంది విప్లవకారులు హతులైరి.

బియ్యపు ఎగుమతి నేవుపట్టణము బాసీన్‌లో కరెన్ జాతీయ సంఘమువారు సమావేశమై, "రక్తపాత రహితంగా, కరెన్ రాజ్యస్థాపన యరుగాలి" అని ప్రార్థించిరి.

పిరియస్ నూకాడిపోను విప్లవ కారులు నుట్టడించి గత రాత్రి ఇనపుగు ప్రాంతమును చుట్టిరి. కాని అధిక జనసమ్మర్దంతో తిరిమిరియ బడిరి.

పాలస్తీనాలో శాంతి నెలకొల్పు సమస్య

ఐక్యరాజ్యసమితికి కౌంట్ బెర్నాడోట్ వివేదిక

న్యూయార్క్, సెప్టెంబర్ 20: పాలస్తీనా ఐక్యరాజ్యసమితి కౌంటుబెర్నాడోట్ ఐక్యరాజ్యసమితికి పంపిన ఆఖరుని వేదికలో ప్రకటితమైనది. ఈ నివేదికలో అరేబియన్లకు యూదులకు అంగీకారమగు పాలస్తీనా శాంతి ప్రణాళికను కనుగొన జాలకపోయెనని అంగీకరించుచున్నాడు. ఐనప్పటికి ఐక్యరాజ్యసమితివారు ఈ సమయమున దృఢమైన చర్య గైకొన్నయెడల అరబ్బులుగాని, యూదులుగాని దానిని బలప్రయోగముతో ప్రతిఘటించరనుచున్నాడు. పాలస్తీనాలో ప్రస్తుతము అమలులోనున్న యుద్ధవిరామమును సంధిగా మార్చవలెనని లేదా ఉభయపక్షముల సైనికులను నిరాయుధులను గావించి శాంతికాలమువరకు ఉభయులు యుద్ధము నాపునట్లు చేయవలెనని ఆయన కోరుచున్నాడు.

ఆతడు 7 సూచనలు గావించుచున్నాడు. అధికేవన పాలస్తీనాలో తిరిగి శాంతిని నెలకొల్పడానికి భంగమకలుగకుండా ఏలైనచర్యలనన్నిటిని గైకొనవలెను. ఇజ్రేల్ సరిహద్దులను ఉభయుల అంగీకారముపై నిర్ణయింపవలెను. ఇది సాధ్యముకానియెడల ఐక్యరాజ్య సమితి వారే ఈ సరిహద్దులను నిర్ణయింపవలెను. తమ యిండ్లు వాకిళ్లు వదలి వెళ్లవలసివచ్చినవారు తిరిగి తమ గృహములకు వచ్చుహక్కును ధృవపరిచి, దానిని అమలుచేయవలెను. జరుసలమును ఐక్యరాజ్యసమితి కంట్రోలులోనుంచుకొనవలెను. దానియందలి పవిత్రస్థలములకు సంపూర్ణరక్షణ మొసంగవలెను. ఈ పవిత్రస్థలములకు అందరువచ్చు హక్కు ఉండవలెను. సరహద్దుల విషయమునను, మానవహక్కుల విషయమునను అంతర్జాతీయ సంస్థపూచీ యొసంగవలెను. అరబ్బీ యూదు రాజ్యముల మధ్య సరిహద్దులను ఐక్యరాజ్యసమితివారు ఏర్పరుపవలెను. సాంకేతిక సరిహద్దు సంఘమొకటి ఈ హద్దులను నిర్ణయించవలెను. హాయిఫా అందరు ఉపయోగించుకొనదగినదేనని, లిడ్డా అందరు ఉపయోగించుకొనదగినదనీ విమానాశ్రయమని ప్రకటింపవలెను. ఐక్యరాజ్యసమితివారు ఒక ప్రత్యేక పాలస్తీనారాజీ కమిషను నేర్పరుపవలెను.

యూదురాజ్యమువెలుపలనున్న రూపాగములు యెవరిక్రింద నుండవలెను? అను విషయమును పాలస్తీనా అరబ్బులతో బాగుగా నాలోచించి అరబ్బీ రాజ్యముల ప్రభుత్వములకు వదలివేయవలెను. ఐనప్పటికి పాలస్తీనాయందు అరబ్బులుండు భూభాగమును ట్రాన్స్‌జోర్డాన్‌లో కలిపివేయుటకు బలీయములగు కారణము లున్నవి అరబ్బీ కరజాగతులు యూదుల కంట్రోలులో నున్న తమ గృహములకు తిరిగివచ్చు హక్కును ఐక్యరాజ్య సమితివారు ధృవపరుపవలెను. తిరిగి రానివారి ఆస్తికి పరిహారము చెల్లించుపనులను, ఐక్యరాజ్య సమితి రాజీ కమిషను అజమాయిషీ చేయవలెను.

మధ్యవర్తిత్వముచేయు కృషిలో విమర్శఘట్టము సంప్రాప్తమైనదని, ఐక్యరాజ్య సమితి జనరల్ ఎసెంబ్లీ అత్యంత ప్రధానమైన నిర్ణయములు చేయవలసిన సమయము వచ్చినదని కౌంటు బెర్నాడోట్ తన నివేదికలో చెప్పుచు యిట్లనుచున్నాడు:—

"గత నవంబరు నాటినుండియు యూగోస్లావియా రాజ్యము సజీవమైన, బలీయమైన రాజ్యముగా నున్నది. అనేక దేశములవారు దానిని ప్రత్యేక రాజ్యముగా గుర్తించియున్నారు ఇట్లు గుర్తించిన రాజ్యములలో ఫెడరేటివ్ మండలి శాశ్వత సభ్యత్వము కల రెండు దేశములు కలవు. ఇది ముఖ్య విషయము. యూదులు సాగియుండినయెడల అది చప్పబడి పోయియుండెది ఇట్లు చప్పబడి పోవుటవల్ల యూదులకు విజయము లభించినట్లు లయ్యెడిది. అరబ్బులు సందిగ్ధావస్థలో పడినారు. అదియే దన, ఐక్యరాజ్య సమితి అధికారమును వ్యాజమున యేర్పరుపబడిన యూదరాజ్యము బలప్రయోగము చేతనే తొలగింప బడవలసియున్నది; ఇట్లగుట చేత అరబ్బులు యూదు రాజ్యమును అంగీకరింప వలెను. లేదా ఐక్యరాజ్య సమితిని ధిక్కరింప వలెను"

వలస విషయమై బెర్నాడోట్ యిట్లు చెప్పెను —యూదు రాజ్యసమస్య పరిష్కారమైన యెడల వలస సమస్యయొక్క అంతర్జాతీయ ప్రాముఖ్యము తగ్గును ఐనప్పటికి యూదులు తమ పొరుగు వారగు అరబ్బులతో మిత్రత్వమును పెంపొందించుకొనుటకు గాను తమ వలస విధానమును నిర్వచించుట ఉచితము ఈ విధానము అరబ్బుల భయములను తొలగించునదిగా నుండవలెను."

హింసాకాండ నివారణకు ఇస్రేల్ ప్రభుత్వనిబంధనలు

టెల్‌ఎవీవ్, సెప్టెంబర్ 20: ఇస్రేలులో హింసాకాండను నివారించుటకు గాను నిబంధనలు గావింపబడినవి. ఇస్రేలు ప్రధాని, దేశరక్షణశాఖమంత్రి బెంగురియన్ తో నెలువడిన ఈ నిబంధనలు దౌర్జన్య చర్యలలో చురుకుగా పాల్గొనువారికి 5 నుండి 20 సంవత్సరములవరకు శిక్షలు విధించుచున్నవి దౌర్జన్యసంస్థలలో సభ్యులకు వారికి ఒక సంవత్సరమునుండి 5 సంవత్సరములవరకు శిక్ష, ఈ సంస్థలకు తోడ్పడువారికి మూడు సంవత్సరముల వరకు శిక్షలేక వేయి రూపాయలు జరిమాన విధించుటకు నిబంధనలలో యేర్పాటు కలదు. ఇస్రేల్ ప్రధాని, దేశరక్షణశాఖ మంత్రియునైన డేవిడ్ బెన్ గురియన్ పంతొమ్మిదవ తేదీన నిన్న మంత్రి వర్గమువారు ఆమోదించిరి కౌంట్ బెర్నాడోట్ హత్య జరిగిన నాటినుండి యిప్పటివరకు దౌర్జన్యవాదులను అనుమానముపై దాదాపు 200 మందిని అరెస్టు చేసియున్నారు.

సుక్కూరువద్ద ముస్లింల దురాగతాలు

ఇద్దరు హిందువుల మరణం 19 మందికి గాయాలు

న్యూఢిల్లీ, సెప్టెం 20: హైద్రాబాద్‌పై భారతప్రభుత్వం శర్యలభుపక్రమించినదని తెలియగానే, సెప్టెంబరు 18 వ పాకిస్థాన్‌లోని సుక్కూరువద్ద ముస్లిములు హిందువులపై దండెత్తిరనీ, ఆ పట్టణము జరిగిన కలభాలో 19 మంది ముస్లిమేతరులు గాయపడిరనీ, ఇద్దరుహిందువులు కత్తిపిఠచుటచే మందున బహుశా వధింపబడిరనీ తెలియ వచ్చుచున్నది. ఇక్కడ 144 వ సెక్షను జారీచేయబడినది. ముస్లిమేతరులు భయభ్రాంతులై ఉన్నారు.

ప్రభువులసభ అధికారములు తగ్గించుబిల్లు

లండన్, సెప్టెంబరు 21: ఏదైన ఒక శాసనమును రెండేండ్లు ఆలస్యముచేయు అధికారము ప్రభువులభుభకు కలదు. ఈ అధికారమును రెండేండ్లనుండి ఒక సంవత్సరమునకు తగ్గించు ప్రభుత్వమువారి పార్లమెంటర్‌బిల్లును సూత్రప్రాయముగా కామన్సుసభవారు అంగీకరించి యున్నారు. బిల్లును నిరాకరింపవలెనని ప్రతిపక్షవర్గము వారు ప్రతిపాదించిన సవరణ కామన్సు సభలో 319-192 వోట్లతో ఓడిపోయెను. బిల్లు రెండవసారి పఠింపబడెను. కామన్సు సభలో మూడుపాఠములు పూర్తియైనతరువాత అది ప్రభువుల సభకు బోవును. ప్రభువుల సభవారు దానిని నిరాకరించెదరని అనుకొనుచున్నారు. ప్రభువుల సభవారు నిరాకరించేయెడల కామన్సుసభవారు రెండేండ్లలోపుగా యింకా రెండు సమావేశములలో దానిని ఆమోదింపవలెను. ప్రభువులసభ ప్రతిఘటించినప్పటికి అప్పుడది శాసనమగును.

ఆగాఖాన్ అస్వస్థత

పారిస్, సెప్టెంబరు 20. పాకిస్థానకు గవర్నర్-జనరల్ కాబోవునని సూచింపబడిన ఆగాఖాన్ ఈ సూచనను ఆలోచించుటకైనా శక్తిలేని అస్వస్థతలో వున్నాడని, అతడు రాజకీయములలో ప్రముఖపాత్ర ధరించే స్థితిలో లేదని అతని స్వంత కార్యదర్శి నేడు తెలిపినది. ఆగాఖాన్ 8 నెలలక్రిందట ఆఫ్రికాలో పర్యటించిన సందర్భంలో వచ్చిన అస్వస్థత ఇంకా తగ్గలేదు.

బర్మా రక్షణార్థుల గుర్తు పత్రములు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20: వ్యక్తి నిరూపణ పత్రములు పోగొట్టుకుని, క్రొత్తవాటిని కోరుచున్న బర్మా రక్షణార్థులు మొదటి పత్రములు నిచ్చిన అధికారులకే తిరిగి దరఖాస్తుపెట్టవలెనని, తమ ఫోటోలు, పేరు, చిరునామా మొదలైన వివరములన్నిటితో దరఖాస్తుపెట్టవలెనని ప్రభుత్వము ప్రకటించినది

బొంబాయి డాక్టర్ల నేర్పులో జిన్నా గాఢనమ్మకం

బొంబాయి, సెప్టెంబరు 19 కే॥ శే॥ కాయిదే ఆజామ్ జిన్నాకు బొంబాయి డాక్టర్లపై చాల నమ్మకముండే నీ, వ ఆంత్రిదినాలలో తనకు బొంబాయి డాక్టరు తప్ప మరెవ్వరూ వైద్యం చేయరాదని పట్టుబట్టెనని, బొంబాయి వైద్యవర్గాలవల్ల తెలుస్తున్నది అల్లాగీ, బొంబాయిలోని ఒక ప్రముఖ హృద్రోగ నిపుణుని జియరత్‌కు పిలిపించగా అతడు నిరాకరించెను. తరువాత బొంబాయిలోని మరొక నిపుణ పార్సీ డాక్టరు జియరత్‌కు పిల్లి జిన్నా అంత్యదినాలలో వైద్యముచేసెను.

వివక్షతలేనిస్వాతంత్ర్యమే మాలక్ష్యం

హైదరాబాద్ ముస్లిములకు స్వామీ రామానందుని సందేశము

హైదరాబాద్, సెప్టెంబర్ 20: హైదరాబాద్ రేడియో స్టేషను నుండి స్టేటుకాంగ్రెసు అధ్యక్షుడు రామానంద తీర్థ ప్రజలకిసందేశ మిచ్చెను. "భారత దేశము సార్వజనీన రాజ్యము అవుటచేత, హైదరాబాదులోకూడ ప్రభుత్వమును ప్రజాపత్రాత సిద్ధాంతముమీదనే నిర్మించవలసియున్నది. జాతి కుల మత భేదములేక అందరికీ సమాన అవకాశములు లభించగలవు. అందరు ఒకేవిధమైన స్వాతంత్ర్యమును అనుభవించగలరు. అదే మా సంకల్పము. ఈ అంశమును ముఖ్యముగా గమనించి ఏవిధమైన అపోహలకు భయములకు లోనుకాకుండా అట్టి భావములను తమ మనస్సులనుండి తొలగించివేసికొనవలసినదని వారికి విన్నవించుచున్నాను."

"తమను విముక్తులను చేసినందుకు హైదరాబాద్ ప్రజలు మీకు రుణస్తులు. శేటితో భారత స్వాతంత్ర్యము పూర్తి అయినది. త్వరలో మిమ్ములను కలిసికొనెదను" అని స్వామిజీ శ్రీధాని సెప్రూకు తంతి నంపెను.

హైద్రాబాదుకు వి. పి. మీనన్ ప్రభృతుల ప్రయాణం

పూనా, సెప్టెంబరు 20: సంస్థాన శాఖాకార్యదర్శి అయిన వి. పి. మీనన్, సంయుక్త కార్యదర్శి ఎస్. ఎమ్ బుక్, రక్షణ శాఖాకార్యదర్శి హెచ్. ఎమ్. పటేలు తంతి తపాలాశాఖ డైరెక్టరు జనరలు కృష్ణప్రసాద్‌గారలు ఇవాళ ప్రొద్దున ఢిల్లీనుండి విమానంలో హైద్రాబాదుకు బయలుదేరిరి. కాని హైద్రాబాదులో గొప్ప రీతిగా బర్మ ఖరిక్షి వాతావరణపరిస్థితి చాలా ననుకూలంగా ఉన్నందువలన విమానం అక్కడ దిగకుండా వెనుదిరిగి అవహ్నం పూనాకు చేరుకున్నది వారందరూ రేపు హైద్రాబాదుకు తిరిగి వెళ్లెదరు. హైద్రాబాదు సంస్థానంలో మిలిటరీ గవర్నరుగా పనిచేయుచున్న మేజర్ జనరల్ చౌధురీతోనూ, వీలెంటు జనరలు కె. ఎమ్. మున్షీ ప్రభృతులతోనూ వారు చర్చలు జరిపెదరు.

పూనా, సెప్టెంబరు 21 భారత ప్రభుత్వ సంస్థానశాఖా కార్యదర్శి వి. పి. మీనన్, సంయుక్త కార్యదర్శి యస్. యమ్ బక్, రక్షణశాఖా కార్యదర్శి హెచ్. యమ్ పటేల్, తపాలతంతిశాఖల డైరెక్టర్ జనరల్ క్రిష్ణప్రసాద్‌గారలు పూనానుండి విమానములో బయల్దేరి ఈ మధ్యాహ్నం సికింద్రాబాదుకు వచ్చిరి.

సైన్యముల పతాక వందనం

సికింద్రాబాదు, సెప్టెంబరు 20: భారతీయ సైన్యములు సికింద్రాబాదులో సెప్టెంబరు 22 వ తేదీ ప్రొద్దున కవాతులు జరిపి పతాక వందన మాచరించును.

భారతీయ సైనికులను రజాకార్లే ప్రధానంగా ప్రతిఘటించిరని రక్షణశాఖ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20 హైద్రాబాదు సంస్థానంలోకి భారతీయ సైన్యములు ఇటీవల ఎత్తివెళ్లినప్పుడు, వారిని ప్రతిఘటించినది ప్రధానంగా రజాకార్లే ననీ, శతఘ్నులు, ఆటోమాటిక్ ఆయుధములు మొదలైన అధునిక మారణాస్త్రములను ధరించి రజాకార్లు మొండిపట్టుదలతో అడుగడుగునా తీవ్రంగా ప్రతిఘటన సాగించిరనీ తెల్పుచూ, భారత ప్రభుత్వ రక్షణశాఖ నేడొక ప్రకటన కావించెను ఆ ప్రకటనలో ఇంకా ఈ విధముగా వున్నది రజాకార్లు ఉక్కుశిరస్త్రాణములను సైనికదుస్తులను ధరించి ఆయుధపాణులై ఎదురుకొచ్చిరి; పడమటగా పోలూర్ నుండి తూర్పున బెజవాడనుండి సాగివచ్చుచున్న మనసైనిక శ్రేణుల పురోగమనము వీరు ప్రాణపణంగా ప్రతిఘటించిరి

నల్గొండ, ఔరంగాబాద్, బల్లార్షా, సూర్యాపేట, ఖమ్మంమెట్టు, మొదలైన ప్రాంతములలో మనసైనికులు రజాకార్లపై తీవ్రముగా దాడిచేయవలసివచ్చెను. హోస్పేట్-గడగ్ రైల్వేను తుంగభద్ర మీద కర్నూలు సమీపంలోవున్న వంతెనలను స్వాధీనపరుచుకొనుటకు రజాకార్లు అనేక పర్యాయములు ప్రయత్నించిరి; కాని మన సైన్యములు వారి ప్రయత్నములన్నిటినీ విఫలమొనర్చినవి.

హైద్రాబాదుపై జరిపిన సైనికచర్యలలో సుమారు 1200 మంది రజాకార్లు నిహతులైనారు; అనేకమంది తుపాకీగ్రుళ్లైరి, 450 మందికిపైగా రజాకార్లు కైదు చేయబడిరి మరణించిన రజాకార్ల సంఖ్య చేలాదిగాను లక్షలాదిగాను వుంటుందని దేశంలో ఇటీవల ప్రచారమైన వార్తలు పట్టి కట్టుకథలు. మనసైన్యములు హైద్రాబాదు రాజధానిలో ప్రవేశించినప్పుడు కూడా, రజాకారు ముఠాకారులు భూతద్దు ప్రాంతములలో ఇంకనూ కాల్పులు జరుపుచుండగనూ సాగించుచున్నారు, రజాకారు రాటు భాస్త్రీగావున్న ఈ విధ ప్రాంతములలోనూ ప్రతిఘటనను క్రమేణ నిర్మూలించవలసుగుచున్నది"

జగ్జీవన్‌రామ్ ఉద్బోధ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20: రజాకార్ల కారిముఠాకు విముక్తులైనందుకు హైద్రాబాద్ సంస్థాన ప్రజలనూ, ప్రత్యేకించి హరిజనులనూ, అభినందించుచూ భారత ప్రభుత్వ కార్మిక శాఖా మంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ గారు నేడీ క్రింది సందేశమిచ్చిరి —

దారిద్ర్యంలో మగ్గుచున్న సంస్థాన వారి జనులను, హైదరాబాదు దుండగీళ్లూ, ఇండిపోటు ముఠాలు స్వప్రయోజనమునకై విని యాగించుకొనవలెనని ప్రయత్నించిరి. కాని హరిజనులు ఈ దస్యుయాకల ప్రలోభములకు ఎరకాకుండా, వారి బారినుండి ఆత్మసంరక్షణ చేసుకొన గల్గిరి. అదృష్టవశాత్తు హైదరాబాదుదుండగులు నిర్మించుకున్న గాలిమేడలన్నీ ఒక్కఊపుతో నేడు కూలిపోయినవి వారి నిష్ఠుర పీడనమునుండి హరిజనప్రజలు నేడు విముక్తులైనారు.

హైద్రాబాదులో ఒకసంవత్సరంఉదయించినది; సంస్థాన హరిజనులు ఇంతకాలమూ తమమనశ్శరీరములను దాస్యాంధకారంలో బంధించి ఉంచిన శృంఖలములను విచ్ఛేదంచేసి హైద్రాబాదులోనీ, ఇండియాలోనీ, మిగతా ప్రజలందరితో సమానంగా దేశము యొక్క భాగ్యదేయంలో పాలు పంచుకోగలరని ఆశించుచున్నాను. ఈ నవశకప్రాంగణంలో నూతనాధ్యాయము తెల్లనో ఆడుగడుగునా ఉదయించగలవు; వీటన్నిటిలో వారు భాగస్వామ్యమును వహించవలెను మీరు మీమధ్యనున్నవారిలోనుండి భయమును, సంకోచమును పారద్రోలి అభ్యుదయ శక్తులతో సహకరించి పనిచేయుటకు ముందుకు రావలెను. సారంగికంగా గాని, ఆర్థికంగా గాని, రాజకీయంగా గాని పరమీన అనేది నామమాత్రంగాకూడా గోచరించని ఒక నూతన సమాజవ్యవస్థను నిర్మించుటకై మీ రందరూ సహకరించవలెను."

సంస్థానంలో శాంతిరక్షణ నాయకుల విజ్ఞప్తి

సికింద్రాబాదు, సెప్టెంబరు 20: సంస్థానమందు శాంతిభద్రతలను పునరుద్ధరించుటలో భారతీయ సైన్యమునకు తోడ్పడవలసిందిగా విజ్ఞప్తిచేయుచూ, హైద్రాబాదు సంస్థాన కాంగ్రెసు అధ్యక్షుడు స్వామీ రామానందతీర్థ, మరి కొంతమంది ప్రముఖనాయకులు నేటిరాత్రి హైద్రాబాదు రేడియోలో ప్రసంగములు చేయుదురు.

ఎలగ్ల సంక్షోభములు చేరదీసినవారిని కఠినంగా శిక్షించవలసునని హెచ్చరించుచూ మిలిటరీ గవర్నరు చేసిన ప్రకటనచేసెను. మిలిటరీ గవర్నర్ జారీచేసే ఆజ్ఞలను అంశములను శిరసావహించవలసిందని సంస్థాన ప్రజలకు ఆజ్ఞాపించుచూ నిన్న నైజాంకూడా ఒక ఫర్మానాను జారీ చేసెను.

ఖమ్మంమెట్టు - బెజవాడ రైల్వేసౌకర్యములు

బెజవాడ సెప్టెంబర్ 20 ఖమ్మంమెట్టు బెజవాడ రైల్వేలైనుసంపూర్ణముగా భాగు చేయబడినవని కాని ప్రయాణీకుల రవాణా ఇంకనూ ప్రారంభము కాలేదని మూవిలేఖరి తెల్పుచున్నాడు.

బెజవాడ డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌పోర్ట్ సూపరింటెండెంట్. శ్రీమూర్తి, ఎక్సిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ కుప్పస్వామి, ఎలక్ట్రికల్ ఇంజనీర్ శ్రీ నాయుడు. యం. యస్. యం రైల్వే సిబ్బందితో సహా ఖమ్మంమెట్టు దోర్నకల్ మార్గమును బాగు చేయుటకు నేడు బయలు దేరినారు. పోలీసు చర్యలు ప్రారంభమయిన నాటినుండి సంస్థానములోని వారికి అవసర పదార్థములే బయట దొరకుట లేదుగాన, ఇట్టి పదార్థములను వెంటనే రవాణా చేయుటకు కూడా ఏర్పాటులు జరిగినవి.

పాకిస్థాన్ నోట్లు

కరాచీ, సెప్టెంబరు 20 పాకిస్థాన్ ప్రభుత్వము చెలామణీ చేసిన 5, 10, 100 రూపాయల నోట్లు కరాచీ, లాహోరు, ఢాక్కాలలోని పాకిస్థాన్ స్టేట్ బ్యాంకులనుండి అక్టోబరు 1 నుండి ఇవ్వబడునని, పాకిస్థాన్‌లోని భారత ఇంపీరియల్ బ్యాంకు వివిధ కార్యాలయములు నుండిగూడ అవి యివ్వబడునని ఒక ప్రకటన తెల్పుచున్నది

లండన్, సెప్టెం 20 భారత హైకమీషనర్ వి. కే. కృష్ణమీనన్ నేడు ఇండియానుండి లండను తిరిగివచ్చెను.

ఖాదీ కార్యక్రమంపట్ల ప్రజల అశ్రద్ధ

అసెంబ్లీలో మంత్రిగారి ప్రకటన

చెన్నపట్నం, సెప్టెంబర్ 21 మద్రాసు శాసనసభలో నేడుదయం ఫిల్టా అభివృద్ధి కార్యక్రమం గురించి అనేక ప్రశ్నలు వచ్చినప్పుడు మంత్రి గురుపాదం గారు సమాధాన మిచ్చుచూ ఖాదీ కార్యక్రమంపట్ల ప్రజలందరూ అశ్రద్ధనహించుచున్నారనీ, అందువలన కార్యక్రమం తృప్తికరంగా జరగడంలేదనీ తెలిపిరి. ఫిర్కా అభివృద్ధి కార్యక్రమంకూడా తృప్తికరంగా సాగుటలేదనీ, కార్యక్రమములో ప్రధానమైన మార్పులను తెచ్చుటకు ప్రభుత్వం యత్నించుచున్నదనీ కూడా తెలిపిరి.

శ్రీ మణికట్టా వారి ప్రశ్నకు సమాధానముగా ఫిర్కా అభివృద్ధి కార్యక్రమ వివరములను వివరించుచూ ఒక పద్ధతిని పథ్యులకు ఇచ్చిరి.

ఈ కార్యక్రమములో ఘటీర పరిశ్రమల శిక్షణను ప్రస్తుతమునకు మాని వేసినారు. ఘటీర పరిశ్రమలు యెచ్చట వృద్ధి లోనున్నవో అచ్చట శిక్షణ నిచ్చుటకునూ కార్యక్రమములో పెద్ద మార్పులను తెచ్చుటకునూ ప్రభుత్వం నిశ్చయించినది. ఈ కార్యక్రమములో అవసరమైనచోట్లకు వీలైనచో విద్యుచ్ఛక్తి సప్లయి చేయబడును గాని దానినే ప్రధానముగా పెట్టుకొనరు.

ఫిర్కా అభివృద్ధి కార్యక్రమం త్వరలో ఫలవంతముకాజాలదనీ, 10 సం॥ లో ఫలితములు కనిపించవచ్చునని మంత్రిగారు చెప్పిరి.

ఫిర్కా ఆఫీసర్ల శిక్షణ యింత వరకూ జరిగినది చాల అసంతృప్తికరముగానున్నది అందులకు కొత్తగా కల్లుపట్టి అమ్మకోట (తిరుచునాపల్లి జిల్లా) 40 మందికి శిక్షణము యీ మాసంలో ప్రారంభించినారు. ఈ ఆఫీసర్ల పేర్లను "గ్రామ సేవకులు" గా మార్చినారు త్వరలో ఈ గ్రామసేవకులను ప్రభుత్వం సమావేశపరచనున్నది. ఈ కార్యక్రమం ఒక్క ఫిర్కాలో సైతం సంతృప్తికరంగా జరిగినగాని ఇతర ప్రాంతములలో అమలుపరచజాలము.

తరువాత కార్యక్రమములోని వివిధ శాఖలగురించి పలు ప్రశ్నలు వచ్చినవి వానికి సమాధానము లిచ్చుచూ మంత్రిగారి క్రింది వివరములు తెలిపిరి.

ఫిర్కాలలో బావుల త్రవ్వు కార్యక్రమం విరివిగా వ్యాప్తిచేయబడుచున్నది. ఈ కార్యక్రమమునకు 1949 మార్చి బడ్జెట్‌లో అధిక వసతు లేర్పాటుచేయబడును.

విద్యా విషయమై ఎన్నబడిన ఫిర్కాలలో నిర్బంధ ప్రాథమిక విద్యా విధానమును అమలుజరుప వీలులేకున్నది. ఉపాధ్యాయులు చాలకున్నారు. కాని వయోజనవిద్యా కార్యక్రమము ప్రారంభించబడినది.

గృహనిర్మాణమునకు పట్టిన కార్యక్రమములను గ్రామములలో అమలు జరపరాదని ప్రభుత్వ నిశ్చయం. గ్రామస్థులు మట్టిగోడలు, మట్టినేలను ఇష్టులు చాలును. వారికదే యిష్టము. వీర జీవితవిధానమునకు సిమెంటునేల కాంక్రీటు గోడలు సరిపోవు. చౌకలో ఒక్కొక్క ఇంటికి దాదాపు రు 1000 ఖర్చుతో గృహములు నిర్మించుటకు ఒక కార్యక్రమమును అభివృద్ధి శాఖవారు తయారుచేసినారు. వీరికి ఒక్కొక్క ఇంటికి రు 150 ప్రభుత్వం ధనమిచ్చునట్లును ఒకతలుపు, ఒక కిటికీ ఖర్చులను భరించునట్లునూ, ఒకటిన్నరసెంట్లు చొ॥ స్థలం ఇచ్చునట్లునూ ఇందులో సూచించబడినది. ఈ కార్యక్రమమును ప్రభుత్వం పరిశీలించుచున్నది.

12/10 అడుగులు, 8/10 అడుగులగదులు రెండు, వరండాలు మొదలైనవానితో ఈ గృహములు నిరాడంబరముగా చిన్నవిగా ఉండును. కార్యక్రమమును మొదటరాష్ట్రములో ఆరు గ్రామములలో యత్నించబడును.

ఖాదీ కార్యక్రమం బొత్తిగా అసంతృప్తికరముగా నున్నది, ప్రజలుబొత్తిగా అశ్రద్ధ వహించుచున్నారు. ఇది వరలో ఖద్దరు పట్ల చూపిన శ్రద్ధను ప్రజలు ఇప్పుడు చూపుటలేదు అయినప్పటికీ ప్రభుత్వం యత్నించదలచుకున్నది ప్రచారమును విరివిగా చేయదలచినది. దేశంలో ఖద్దరు చాలటలేదనీ, ఇప్పుడైనను ప్రభుత్వం ఇతర ఉత్పత్తి దారులను ఖద్దరులో వర్తకం చేయుటకు అవకాశ మివ్వరాదా అనీ గుంటూరు జిల్లా సింహాచారావుగారు ప్రశ్నించిరి. అట్టి అవకాశ మివ్వబడదనీ, ఖాదీ ప్రచారమును ప్రభుత్వం తీవ్రతరం చేయగలదనీ, అవసరమైన చోట్ల సహకార సంస్థలను ఏర్పరచ గలదనీ, ఖద్దరును సహకార సంస్థలకు మాత్రమే ఒప్పగించ గలదనీ మంత్రిగారు చెప్పిరి.

ఎందుబడిన ఫిర్కాలలో మద్యనిషేధం తృప్తికరంగానే అమలు జరిగింది. ఆ ఫిర్కాలలో బియ్యపు మరలను ఇప్పుడు తొలగించుటకు వీలులేదు. కాని దేశ విభాగ మేదైన ఉన్నదా యని ప్రభుత్వం విచారణ జరుపుచున్నదని మంత్రిగారు తెలిపిరి.

ఉద్యోగుల త్యాగంపు సంఘము సూచనలు

శ్రీ యస్. సి కాలకృష్ణా, ఉద్యోగుల త్యాగంపు సంఘమువారు సెక్రటేరియట్ సిబ్బంది విషయమై చేసిన సూచన లేవని అడిగిరి శ్రీ గోపాలరెడ్డి అనూచనలన్నీ తనలో ఉన్నవని సమాధాన మిచ్చిరి.

శ్రీ బి. యస్. మూర్తి:- ఎంత మందిని త్యాగింపవలెనని సూచించిరి.

మంత్రి - షుమారుగా 12½ వంతులు

శ్రీ మూర్తి - ఒక చెంత ప్రజాహిత కార్యక్రమములను ప్రభుత్వమే విడువనంటే ఖనిలు, కంట్రోళ్లను పెట్టలేనని అంటూనే మరొకచోట ఖర్చుపెట్టుచున్నారు కదా? ఉత్పత్తి ఎక్కువ మంది ఉద్యోగుల అవసరమగుచున్నది. మరి ఈ త్యాగంపు

నీవు

నివర్‌జన్ వల్ల

డి?

లివర్

కావచ్చును

డి-లివర్ అనగా పిత్త కోష దోష పరిహారము.

TEL

ఉబ్బసం మందు

ప్రవంచప్రఖ్యాతిగాంచిన "లక్ష్మణభూతి" 18-10-48 పూర్తిమవాడు ఒక మోతాదు తీసుకుంటే ఉబ్బసం పూర్తిగా నయమౌతుంది జాబులు ఇంగ్లీషులో వ్రాయాలి.

MAHATMA SREE JANKI SEWASHRAM
P O Chitrakot (U P)

- పూజా కన్సెషన్

15 రాళ్ల రిస్టు వాచి 35/- (కంట్రోలు 48/12)

స్విస్ తయారి ప్రతిది 5 ఏళ్లు గ్యారంటీ.
వెకనుటిధర. తగ్గింపుధర.

చతురం ఆకారం క్రోం	20-8-0	18-8-0
సెంటర్ సెకండ్	22-8-0	20-8-0
ఫ్లాట్ షేప్ క్రోం	24-8-0	22-8-0
.. .. చిన్నసైజు	32-8-0	28-0-0
.. .. సెంటర్ సెకండ్	35-8-0	30-0-0
15 రాళ్ళ క్రోం	48-12-0	35-0-0

ఆలారం టైంపీసు 20-8-0 సుపీరియర్ 25-8-0
బెస్టు 30-8-0 ఏరెండు వాచీలైనా కొన్నవారికి రు5-8-0 విలువగల ఒకఫౌంటెన్ పెన్ ఉచితం

రాజా ఫౌంటెన్ పెన్ 4-8-0 3-8-0
.. .. సుపీరియర్ 6-8-0 5-8-0
బెస్టు రాజా .. గోల్డు నిబ్‌తో 10-8-0 8-8-0

MODEL PEN SUPPLIERS,
Post Box No. 677 CULCUTTA

హక్కు నోటీసు

ఇదివల్ల అందరికి తెలియచేయడమేమనగా అనంతపురం జిల్లా సదరు తాలూకా నారపల గ్రామములో నున్న నా పినతల్లిమైన లేటు గవ్వల ఉల్లెక్కప్ప భార్య లింగమ్మకు నేను ముఖ్యమైన వారసుడను. ఆమె అనుభవించుచున్న నాపినతండ్రి స్థిర చరాస్తును నాకు చెందనివ్వకుండ, నాకు కానటువంటి వాండ్లు దుర్నోటీసులు చేస్తు వున్నట్లు నాకు తెలియుచున్నది ఆమె మిక్కిలి ముసలితనము గలిగి ఇటీవల మతిస్థిరము లేకయున్నది గనుక ఆమెతో ఎవరైనను ఏవిధమైన ఆయక, దాన, విక్రయాదులు చేయించుకొన్నయెడల అవి చెల్లవేరని ఈ నోటీసువల్ల అందరికిని తెలియజేయడమైయనది.

గవ్వల తిక్కలింగన్న కొడుకు నారాయణప్ప
నారపల P. O. అనంతపురం తాలూకా.

కావలెను

విశాఖపట్టణము మునిసిపాలిటీ

విశాఖపట్టణములోని మహాత్మా గాంధి మునిసిపల్ హైస్కూలులో "హెడ్ డ్రాఫ్టర్ల-రెస్యులర్ క్లెడర్"కు తయారు చేయబడు జాబితాలో చేర్చుటకు, అర్హత కలిగిన బి. ఇడి. లేదా ఎల్. టి. అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి దరిమిలా సవరణ చేయబడిన 10-5-1947 తేది గల నెం 975 రు, జి. ఓలో రిజైజు చేసిన ప్రకారము జీతము, అలవెన్సులు యివ్వబడును. అర్హతలు, వయస్సు, వున్న యెడల అనుభవము, తెలియపరచుచు, దరఖాస్తులు పంపుకొనవచ్చును. ఇదివరకే మునిసిపలు సర్వీసులో వున్న బి.ఇడి. లేదా ఎల్. టి. అసిస్టెంటులు దరఖాస్తు పెట్టుకొనవచ్చును. దరఖాస్తులు 1-10-1948 తేదిలోగా విశాఖపట్టణము మునిసిపల్ కౌన్సిల్ కమీషనర్ గారికి చేరవలెను.

బి. సూర్యనారాయణరావు,
కమీషనరు, ఎం. సి.

ఏలము అమ్మకము

సూపరింటెండెంటు ఆఫ్ స్టేషనరీ మద్రాసు వారి ఇన్‌స్ట్రక్షన్సు క్రింద మెసర్సు వారీ & కో, ఆక్షనర్సు మద్రాసు, 1948-వ సంవత్సరము సెప్టెంబరు 29-వ తేది ఉదయము 11 గంటలకు గిండీ నరసింగపురం నద్ద మద్రాసు స్టేషనరీ ఆఫీసు ఆవరణలో సెకండ్ హాండ్ టైపురైటర్లు, డూప్లికేటర్లు, గోనెలు, హూప్ ఐరన్ వగైరా బహిరంగ వేలములో అమ్ముదురు మిగతా వివరములు ఆక్షనర్సునుండి తెలిసికొనవచ్చును.

- LEPROSY & LEUCODERMA

Acute or chronic - partial or all over the body, treated successfully by our safe and world - wide reputed Herbal home treatment in four weeks Particulars on request. Please Correspond in English

KAMALA WORKS (A. P.)
Panchpota Bengal

జావాలో కమ్యూనిస్టులచే పోటీ ప్రభుత్వస్థాపన

అధ్యక్షుడు సోకర్నోకు అవాంతరఅధికారములు

పాలస్తీనాలో అరబ్ ప్రభుత్వం స్థాపించరాదని అబ్దుల్లా కోరిక

లండన్, సెప్టెంబరు 20 మధ్యనర్తి కాంట్‌పాక్ బెర్నాడోట్ హత్యానేరమునకు "ఇజ్రాయిల్ ప్రభుత్వం" మీదనే బాధ్యత అంతా వేయవలెనని ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీకి, భద్రతా మండలికి సిరియా విజ్ఞప్తి చేయగలదని సిరియా ప్రధాని జమీల్ వర్దమ్ బే నేడు డెమాస్కస్‌లో ప్రకటించెను.

మధ్యనర్తి కాంట్ బెర్నాడోట్, ఫ్రెంచి మిలిటరీ పరిశీలకుడైన అంద్రే సెగోల శవములు ఇవ్వాళ ప్రొద్దున రోము నుండి జెనీవామీదుగా వారి స్వదేశములకు విమానములో కొనిపోబడెను.

గత రాత్రి జెరుసలేమ్‌లోని మియా షెరీమ్ ప్రాంతంలో యూదులు దాడి చేయగా అరబ్బు సైనికులు వారిని తిరుగొట్టిరనీ, ఈ సంఘర్షణలో 150 మంది నిహతులైనారనీ, అరబ్ సైన్యం ప్రకటించినది. గత రాత్రి నగరంలోని మరికొన్ని చోట్ల కూడా కాల్పులు జరిగినవట.

ప్రస్తుతం, పాలస్తీనాలో అరబ్ ప్రభుత్వమును నెలకొల్పుట తనకు అసమ్మతమని ట్రాన్స్‌జోర్డాన్ రాజు అబ్దుల్లా, అరబ్ లీగు కార్యదర్శి అజ్జాంపాషాకు నేడు తెలియజేసెను; పాలస్తీనాలో యూదులకు ప్రత్యేక ప్రభుత్వమును స్థాపించుకొనుటకు హక్కుఉన్నదని ఐక్యరాజ్య సమితి లోగడనే గుర్తించినదనీ, తాము గనుక ఇప్పుడు పాలస్తీనాకు ఒక అరబ్బు ప్రభుత్వమును ఏర్పాటుచేసి ఐక్యరాజ్యసమితిచేత దానిని గుర్తింప జేసినట్లయితే, పాలస్తీనాను తమ చేతులతో తామే రెండు ముక్కలుగా విభజించినవారం అవుతామనీ, దేశవిభజనకు ఈ విధంగా మార్గం సుకరం చేయుటం తనకు అయిష్టమనీ, అబ్దుల్లా అరబ్‌లీగుకు తెలియజేసెను. అరబ్‌లీగు రాజకీయసంఘం ఇటీవలనే సమావేశమై, పాలస్తీనాలో అరబ్ ప్రభుత్వమును నెలకొల్పుట గూర్చి చర్చలు జరిపియుండెను.

ఢిల్లీలో 4 గురు పాకిస్థాన్ ముస్లిముల అరెస్టు

ఢిల్లీ, సెప్టెంబరు 20: పాకిస్థాన్‌లోని భారత హైకమీషనర్ నుండి ప్రత్యేక అనుమతిపత్రం పొంది ఇండియాకు వచ్చిన 4 గురు ముస్లిములు అనుమతింపబడిన కాలంకంటె ఎక్కువగా ఇండియాలో ఉన్నందుకు నిన్న విల్లింగ్డన్ విమానాశ్రయంలో అరెస్టుచేయబడిరి.

బటేవియా, సెప్టెంబరు 20: ఇండోనీషియా కమ్యూనిస్టులు నేడు జావాలోని మాదుయిన్ రాష్ట్ర రాజధానిలో ఒక స్వతంత్ర "విప్లవ ప్రభుత్వమును" నెలకొల్పిరి. మాదుయిన్ నగరం ఇండోనీషియాలోని మహానగరములలో 8 వ స్థానమును ఆక్రమించును. కమ్యూనిస్టులు చేసిన తిరుగుబాటును అణచివేయుటకై రిపబ్లికన్ ప్రభుత్వము నేడు ఆధ్యక్షుడు సోకార్నోకు విశేషమైన అధికారమును ఒసంగెను. రిపబ్లిక్ పోలీసులు జోగ్జకర్తాలోని కమ్యూనిస్టు కేంద్రములపై దాడిచేసి ఇంచుమించు 200 మంది కమ్యూనిస్టులను అరెస్టుచేసిరి. డచ్చివారి అధీనమందున్న ప్రాంతములపై ఇంతవరకూ కమ్యూనిస్టులు దాడిచేయలేదని, కాని వారు రహస్యముగా తమ ప్రాంతములలోకి చొచ్చుకొనివచ్చి ఏ క్షణాన్న అయినా సంక్షోభములు లేవదీయవచ్చుననీ, ఇండోనీషియాలోని డచ్చిసేనాని లెఫ్టినెంట్ జెనరల్ ఎస్. హెచ్. స్పూర్ చెప్పెను.

రిపబ్లిక్ సైన్యమునకు చెందిన ఒక పటాలము తిరుగుబాటులో కమ్యూనిస్టులకు తోడ్పడెననీ, మాదుయిన్‌లో రిపబ్లికన్ పరిపాలన నిముషాలమీద పడిపోవుటకు ఇదే ప్రధాన కారణమనీ, రిపబ్లిక్ వార్తా సంస్థ అంటారా తెలుపుచున్నది. సైనిక కార్యాలయంపైన, పోలీసుస్టేషన్, పోస్టాఫీసు, టెలిఫోన్ కార్యాలయములపైన ఆకస్మికంగా దాడులుజరిపి కమ్యూనిస్టులు 8 గంటలలో నగరమును కైవసం చేసుకొనిరి. ఈ సంఘర్షణలో ఇద్దరు రిపబ్లికన్ ఆఫీసర్లు మరణించడమూ, 4 గురు గాయపడడమూ సంభవించెనని తెలియుచున్నది. రిపబ్లికన్ ప్రభుత్వసభ్యులు దేశద్రోహులనీ, రిపబ్లిక్ వామపక్షములన్నిటినీ, నిర్మూలించివేయుటకై ప్రస్తుత ప్రభుత్వం డచ్చివారితో కుట్రపన్నుచున్నదనీ, మాదుయిన్ రేడియో ప్రకటించెను.

దేశంలో అమలులోఉన్న వివిధ శాసనములనూ నిబంధనలనూ అతిక్రమించి యథేచ్ఛగా చర్యతీసుకొనుటకు అధ్యక్షునికి అధికారం ఇచ్చుచూ, రిపబ్లిక్ ప్రధాని నేడొక బిల్లును ప్రవేశపెట్టెను.

వామపక్షంవారు, ఈ విధంగా తిరుగుబాటుచేయనున్నట్లు తమకు ఇంతకుముందు నుంచే తెలుసుననీ, తమ నాయకత్వమున ప్రభుత్వం ఏర్పాటుచేయవలెనని వారు ఎప్పుడు కోరియుండిరో అప్పుడే ఈ తిరుగుబాటుకు బీజములు పడినవనీ, ప్రధాని డా॥ హట్టా చెప్పెను.

రిపబ్లిక్‌ను సంరక్షించుటకై, ముస్లిం మస్జుమీపార్టీ రిపబ్లికన్‌పార్టీలు ఒక సంయుక్త పక్షంగా ఏర్పాటైనవని జోగ్జకర్తానుండి అంటారా ఒక వార్త పంపినది.

రిపబ్లిక్ రాజధానియైన జోగ్జకార్తాలో వామపక్ష పత్రికలన్నీ నిషేధింపబడినవి. ప్రతి వీధిమలుపులోనూ సైనికులు కాపలా కాయుచున్నారు.

మాజీ రిపబ్లికన్ ప్రధాని సూతాన్ షరీర్ కమ్యూనిస్టుల తిరుగుబాటుగురించి ప్రస్తావించుచూ ఇలా అన్నాడు "ఈ తిరుగుబాటు ఇక్కడనుండి తూర్పు జావాలోవున్న రిపబ్లికన్ సైన్యమునకు పాకకుండా ఉంటే, రిపబ్లిక్‌లో అంతర్యుద్ధ ప్రమాదం తప్పిపోగలదు; రిపబ్లిక్ అధికారులు అప్పుడు త్వరలోనే పరిస్థితిని మళ్ళీ అదుపులోకి తీసుకొని రాగలరు." డచ్చిప్రభుత్వం వెంటనే రిపబ్లిక్ వ్యవహారములలో జోక్యంచేసుకొని కమ్యూనిస్టుల తిరుగుబాటును అణచివేయుటకు ప్రయత్నించవలెనని రెండు డచ్చి పత్రికలు నేడు తమ ప్రభుత్వమునకు విజ్ఞప్తి చేసినవి.

డచ్చి విదేశాంగమంత్రి ఆరోపణ

వాషింగ్టన్, సెప్టెంబరు 20: ప్రస్తుతం ఆగ్నేయ ఆసియాఖండ దేశములలోనూ, ఇండోనీషియాలోను కమ్యూనిస్టు తిరుగుబాటుకు, మాస్కో ప్రత్యక్ష ప్రేరేపణే కారణమని, డచ్చి, విదేశాంగ మంత్రి యుడోస్టికర్ నేడు ప్రకటించెను. ఇండోనీషియా కమ్యూనిస్టు నాయకుడు మాసో 25 సంవత్సరములనుండీ మాస్కోలో ఉంటూ తర్ఫీదుపొంది వచ్చినవాడని బాంకాక్‌లో సోవియటు రాయబార వర్గముగూడా ఆగ్నేయ ఆసియా దేశములలో అశాంతిని ప్రోత్సహించుచున్నదని పత్రికావిలేఖరుల సమావేశములో మాట్లాడుచూ యీయన ఆరోపించెను.

జావాలోనూ తదితర ప్రదేశములలోనూ కమ్యూనిస్టు తిరుగుబాటు కక్షులను ప్రతిఘటించుటతో యథార్థ ప్రజా నాయకులను బలపర్చుటే డచ్చి ప్రభుత్వ విధానమని, ఇండోనీషియా ప్రధాని డా॥ మహమ్మద్ హట్టా, ఆచరణనాన్యమైన పరిష్కారప్రతిపాదనలతో ముందుకు వచ్చినట్లయిన ఆయనతో సంప్రదించుటకు డచ్చి ప్రభుత్వం సుముఖంగానున్నదని స్టిక్కర్ చెల్లడించెను. కమ్యూనిస్టులను బలపర్చే ఒడంబడికకు దేనికీ రిపబ్లిక్ ప్రభుత్వంతో డచ్చిప్రభుత్వం ఒప్పుకొనదనిగూడా స్టిక్కర్ తెలిపెను.

స్టిక్కర్ అమెరికాకువచ్చి మూడు రోజులైనది. ఈయన త్వరలోనే పారిస్‌కువెళ్లి ఆగ్నేయాశియా దేశాలలో ఆశాంతినిగురించి బ్రిటిష్ అమెరికన్ విదేశాంగ మంత్రులతో చర్చించును.

కమ్యూనిస్టుల నణచుట రిపబ్లిక్ ప్రభుత్వం చేతనవునని అందువల్ల ప్రస్తుతం రిపబ్లిక్ ప్రభుత్వమునకు డచ్చిప్రభుత్వము సహాయము చేయబోదని నమ్మకముగా తెలియవచ్చినది.

జావాలో రెండవ రిపబ్లికన్ పట్టణమైన సురాకార్తాలో రిపబ్లికన్ అధికారమును పునఃస్థాపించుటకు తీవ్రమైన చర్యలు గైకొనబడుచున్నవి. రిపబ్లికన్ యువకులు నేడు సురాకార్తాలో సమావేశమై, అనవసర రక్తపాతమును, అంతర్యుద్ధ ప్రమాదమును నివారించవలసినదిగా ప్రజానీకమునకు విజ్ఞప్తి చేసిరి. రిపబ్లికన్ రాజధానీనగరమైన జోగ్జకర్తా వీధులలో మిలిటరీ బందోబస్తు యేర్పాటు చేయబడెను. అనేక వార్తాపత్రికలు మూసివేయబడెను. నేడు సంకల్పింపబడిన కమ్యూనిస్టు ప్రదర్శనపై ఆంక్ష విధింపబడెను.

మంత్రి కూర్మయ్యగారి సంచార కార్యక్రమం

చెన్నపట్నం, సెప్టెంబరు 20: హరిజనాభ్యుదయ శాఖా మంత్రి శ్రీ వేముల కూర్మయ్యగారు ఈనెల 28 వ తేదీన బయలుదేరి పశ్చిమ గోదావరిజిల్లా, తూర్పు గోదావరిజిల్లాల పర్యటనచేయుచున్నారు 28 వ తేదీ సాయంకాలం మెయిలులో బయలుదేరి మర్నాడుఉదయం నిడదవోలు అక్కడనుంచి నరసాపురం, పశికేటిపల్లి, మలికపురం వెళ్ళగలరు. 30 వ తేదీని అంతర్వేది దేవాలయంలో హరిజనులను ప్రవేశపెట్టగలరు. తరువాత ఆదివారాలోలు, నగరం, తిరిగి నరసాపురం వెళ్ళగలరు. మర్నాడు నిడదవోలు, బెజవాడ వెళ్ళగలరు. తరువాత తూర్పు కృష్ణాజిల్లాలో మద్యనిషేధ ప్రచారంలో పాల్గొందురు.

నోటీసు

కర్నూలు జిల్లా జడ్జి కోర్టులో
O. P. 120/48.

మైనరు బోయ నారాయణ విషయములో అర్జిదారు: నామాల తిమ్మప్ప.
రెస్పాండెంట్లు: బడుతూరు సెట్టికల్లు వగైరా.

మైనరుకున్ను అతని ఆస్తులకున్ను తనమగాని యితర సరిఆయిన వారినిగాని గార్డియనుగా యేర్పాటుచేయమని కోరి అర్జిదారు అర్జి దాఖలు చేసినాడు. ఆక్షేపణ వున్నవారు 29-9-48 తేదికి కోర్టువారితో తెలుపుకోవలయును.

R. Loca Rama Rao,
అర్జిదారు వకీలు.

వేలం నోటీసు

జలరాణి- నావ నెం. 129 – 1945 సంవత్సరములో కవర్డ్‌షెడ్ వద్ద నిర్మించబడినది. సెయిల్, త్రాళ్లతో లంగర్లు, చేదలు, రెస్యులేమను, సైడు & లంగరు లైట్లు మొదలగు అన్ని పరికరములతో కూడినది. కొలంబో రవాణా ఒకసారి రాకపోకలకు రు 6,000/- రాబడి - తెల్ల టేకుతో నిర్మితము. బ్యులు పుస్సై చెట్టు కలపతో చేయబడినవి. రిజిస్టరు టన్నేజి 142-52 టన్నులు లోడింగు రిపాసిటి 2500 బస్తాలు. డెడ్ వెయిట్ 80 టన్నులు. తూత్తుకుడి, ఎస్. ఎల్. జి. పాంటూన్ డిపోదగ్గర తూత్తుకుడి బీచివద్ద గవర్నమెంటు వేలము దారులైన వారి & కో, మదరాసుర్ వారినే 1948-వ సంవత్సరము సెప్టెంబరు 25-వ తేది సాయంత్రము 5-30 గంటలకు వేలము వేయబడును.

A Remarkable -Change

నీవు ప్రతి ఉదయమూ జీవశక్తి తొణికిసలాడుచూ, మేల్కొనవలెనంటే బై-కోలేట్స్‌ను సేవింపుము. బలీయమైన గుణం చేయాలంటే, పడుకునే ముందు రెండు సేవించుము. బడలిక యావత్తు పోయి, నీవు పడుచుగా కనిపింతువు. నీ కన్నులు యౌవన తేజముతో వెలుగును. చెక్కిళ్లు ఆరోగ్య సంపద వెలిగ్రక్కును. ఋజువు కాబడిన శక్తిగల స్టెరన్సువారి బై-కోలేట్సు వైద్యులెల్లరచే సిఫారసుచేయబడినవి.

BI-COLATES STEARNS

జోధ్‌పూర్ కమర్షియల్ బ్యాంక్ లిమిటెడ్.

(జోధ్‌పూర్ సంస్థానములో ఇన్‌కార్పొరేటు చేయబడినది. పెంబర్లదాత్మక పరిమితమైనది)
హెడ్డాఫీసు. జోధ్‌పూర్. చేర్మన్ నారాయణ్ లాల్ బన్‌సీ లాల్.
జారీచేసిన మూలధనం రు 1,00,00,000 | చెల్లించబడిన మూలధనం రు50,00,000
రిజర్వు ఫండు రు 3,50,000

సేవింగ్సు బ్యాంక్ అకౌంటు – సేవింగ్సు బ్యాంకు అకౌంట్లమీద 5 రూపాయల బాధ్యములో రు 20,000/-ల వరకు, రోజువారీ నిలవలమీద సాలుకు 1% వంతున గాని కనీసపు నెలవారి నిలవలమీద సాలుకు 1½% వంతున గాని, డిపాజిట్లర్లు యిష్టప్రకారము వడ్డీ యివ్వబడును. సేవింగ్సు బ్యాంకు డిపాజిట్లు. వారానికి రు 1,000/-లకు మించకుండా, రెండుసార్లు చెక్కుల ద్వారా సొమ్ము తీసుకొనవచ్చును. అన్నిరకముల బ్యాంకింగు, వ్యాపారము చేయబడును.

టి. నాగేశ రావు,
ఏజంటు, మద్రాసు బ్రాంచి,
26, గోవిందప్ప నాయక్ స్ట్రీట్.

సి. హెచ్. దివాన్జీ,
మేనేజరు.

కోమల్ మాన్యుఫాక్చరింగ్ కెమిస్ట్సు లిమిటెడ్ బొంబాయి
మద్రాసు ఆఫీసు, 289, వైనాబజార్ రోడ్ మద్రాసు
డిస్ట్రిబ్యూటర్లు పెస్టర్స్ పి ఎమ్ సైకేర్ అండ్ కంపెని 289, వైనాబజారు రోడ్ మద్రాసు



మనోహరమైన

రుక్మిణీదేవియొక్క

చర్మమును రక్షించేది

లక్సు

టాయ్‌లెట్ సబ్బు



"నా సౌందర్యపద్ధతి చాల సులభమైనది" అని మనోహరమైన రుక్మిణీదేవి చెప్పుచున్నది. "నేను లక్సు టాయ్‌లెట్ సబ్బుతో నియమము తప్పకుండ మాత్రము కడుగుకొంటాను చుఱుకైన దాని నుడుగు నా చర్మమును నిల్కువలె మృదువుగాను, మెత్తగాను చేయును మీ చర్మమును శుభ్రముగాను, స్వచ్ఛముగాను నుంచుటకు మీరుకూడ, లక్సు టాయ్‌లెట్ సబ్బును వాడవలెను."

లక్సు టాయ్‌లెట్ సబ్బు

సినిమా తారలకు సౌందర్యమునిచ్చు సబ్బు!

LTS 100 193 TL

కాలపరిస్థితుల పరీక్షకి నిలబట్టుకున్నాయి

SERIES No. 5

భారత్ కూడా ఈ పరీక్షలో నెగ్గుకొచ్చింది

పురాతనము నుంచీ భాగుగా స్థాపింపబడిన ఈ బీమా సంస్థ ముందంజవేయుచూ, లాభ ప్రదమై, స్వాతంత్ర్యమైన జీవనము సల్పుకోరు వారలకు ఎల్లప్పుడూ హెచ్చరికతో సహాయము చేయుటకు ఎదురు చూచుచుండును తృప్తి చెందిన ఈ సంస్థోద్యోగుల యొక్క ఎడతెగని విశ్వాసము, స్వధర్మపాలనా శక్తియే, 'భారత్' ను ఈ ప్రస్తుతపు వున్నత స్థితికి తెచ్చినవి

బ్రాంచిలు - ఇండియా అంతటా తూర్పు ఆఫ్రికా, సింహళం, మలయాలో.

Edited, Printed & Published by S. Sambhu Prasad at Andhra Patrika Press, No,7, Thambhu Chetty Street, G. T. Madras.